DEPT. OF INFORMATION & PUBLIC RELATIONS
GOVT. OF ANDHRA PRADESH HYDERABAD.
NEWS PAPER RECORDS
FILE COPY

స్థాపితము 1925 రిజిస్టర్ నెం. ఎ. 95

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

101415

తటస్థ రాజ్యాల శిఖరాగ్ర సమావేశం

ఖాట్మండ్, మే 17

తటస్థ రాజ్యాల శిఖరాగ్ర సమావేశము జరగాలని ఐక్య అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నాసర్, యుగోస్లావియా అధ్యక్షుడు టిటోలు కావించిన ప్రతిపాదన నేపాల్‌కు సమ్మతి సూచకంగా ఉన్నట్లు వ్యక్తమైంది.

ఇటీవల యుగోస్లావ్, యు. ఏ. ఆర్. రాయబారులు నేపాల్ రాజు మహేంద్రను కలిసి యీ ప్రతిపాదనను గురించి వివరించారు.

సదీజలాల వివాదంపై సంప్రదింపులు

హైద్రాబాద్, మే 17

పబ్లిక్ వర్క్స్‌మంత్రి అల్లూరి సత్యనారాయణరాజు నదీ జలాల వివాదంపై పరస్పరం చర్చించడానికి రేపు ఉదయం 8 గంటలకు తమ ఇంటలో వివిధ రాజకీయ పార్టీల నాయకులను శాసన సభ్యులను సమావేశ పరుస్తున్నారు.

శ్రీఅల్లూరి సంప్రదింపులకై 25 గురిని ఆహ్వానించారని వీరిలో శాసనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీసుందరయ్య, డాక్టర్ ఎమ్. చెన్నారెడ్డి, అచ్యుతరెడ్డి, వి.వి. రాజు, పి.వి. నరసింహారావు వి. గోపాలకృష్ణయ్య, గౌతులచ్చన్నగారలు కలరని తెలుస్తున్నది.

నంపుటి: 14 సంచిక: 128 :: హైద్రాబాద్, గురువారము 18 - 5 - 1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

నదీ జలాల వివాదంపై గుల్హాతి కమిషన్ సంప్రదింపులు

ఆహార సమస్యా పరిష్కారానికి బహుముఖ కృషి

తీవ్రతర వ్యవసాయ కార్యక్రమాన్ని విజయవంతంచేయాలని శ్రీ శంకర్

న్యూఢిల్లీ, మే 17

దళవారీ అమలుజరిగే తీవ్రతర వ్యవసాయ కార్యక్రమం ఆహార సమస్యా పరిష్కారానికి బహుముఖంగా జరిగే కృషి అనీ, ఆదర్శప్రాయమైన యీ కార్యక్రమం విజయవంతమైతే ఆహార సమస్య సత్వరం పరిష్కారం కాగలదనీ కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రిత్వశాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ వి. శంకర్ ఆ కార్యక్రమంతో సంబంధంగల భారత ప్రభుత్వ సిబ్బంది ఫోర్డు ధర్మ సంస్థ సాంకేతిక సిబ్బందికీ శిక్షణకోసం నాలుగు రోజులపాటు యేర్పాటుచేసిన సమావేశాన్ని ప్రారంభిస్తూ ఉద్ఘాటించారు.

ఎంచుకున్న ఏడు జిల్లాలలోనూ తీవ్రతర వ్యవసాయ కార్యక్రమం ఒక్కచోట అమలు జరగడంలేదనీ, దానితోపాటు ఉద్యానవనాల పెంపకం, పశుల పెంపకం, మొదలైనవి కూడ అమలుజరుగుతున్నాయనీ, మేలురకం వ్యవసాయ విధానాలనూ, మేలురకం పనిముట్లనూ రైతులు అమలుపరిచేట్లు చేయడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన లక్ష్యమనీ శ్రీ శంకర్ చెప్పారు.

వ్యవసాయ ప్రణాళికలు విస్తృతావకాశాలను కల్పించాలనీ రైతులకు చరవతి లభించడానికి వీలుగా పుండాలనీ, యీ విషయంలో రైతుల లక్ష్యాలు, ప్రభుత్వ లక్ష్యాలు సమానముగా వుండాలనీ, పరస్పరం సహకరించి కృషిచేయాలని కూడా ఆయన అన్నారు. ఈ కార్యక్రమం ప్రయోజనాలను వినియోగించు కోనేందుకు రైతు సమర్థులై వుండాలనీ, యీ కార్యక్రమ నిర్వహణలో సిబ్బంది, పాలక సిబ్బందికూడా సమర్థవంతంగా వ్యవహరించాలని కూడా ఆయన అన్నారు.

ఫోర్డు ధర్మ సంస్థకుచెందిన డాక్టర్ ఆర్థర్ డి. వెబెల్ చర్చనుప్రారంభిస్తూ ఈ తీవ్రతర వ్యవసాయ కార్యక్రమ లక్ష్యాలను సాధించేందుకు యథాశక్తి కృషిచేయాలన్నారు.

తృతీయ ప్రణాళికాకాలం ఆఖరుకు భారతదేశ ఆహార అవసరాలను తీర్చడానికి వ్యవసాయోత్పత్తులు రెట్టింపు కావాలనీ, యీ సవాలును ఎదుర్కోడానికి యీ కార్యక్రమం ఒక్కచే తగినదనీ, రైతులకు అన్ని సౌకర్యాలనూ కల్పించి వ్యవసాయాభివృద్ధిని సాధించేందుకు వారికి తోడ్పడాలనీ ఆయన చెప్పారు.

ప్రణాళికా రచనా సంఘానికి చెందిన డాక్టర్ యస్. ఆర్. సేన్ మాట్లాడుతూ యీ దళవారీ కార్యక్రమ నిర్వహణలో ఆర్థిక, సాంఘిక పురోభివృద్ధికి ప్రాధాన్యం యివ్వాలన్నారు.

దక్షిణ కొరియా మంత్రుల అరెస్టు

హాంగ్‌కాంగ్, మే 17

దక్షిణ కొరియా ప్రధాని డా॥ జాన్ చాంగ్‌ను ఆయన మంత్రివర్గ సభ్యులను సైనిక పాలకవర్గం అరెస్టు చేసినట్లు పెకింగ్ రేడియో ప్రకటించింది. ఈ వార్తను మరోవర్గమేదీ ఇంకా ధ్రువపరచలేదు.

దక్షిణ కొరియా ప్రథమ పదాతిదళాధిపతి లెఫ్టినెంట్ జనరల్ హాంలింలీ రాజకీయంగా తటస్థ పద్ధతిని అనుసరించాల్సిందిగా తన సేనలకు ఆదేశం ఇచ్చినట్లు ప్రకటింపబడింది. సైనికులకు శత్రువులు ఉత్తరకొరియాలోని కమ్యూనిస్టులన్నది మనస్సులో ఉంచుకోవాలనికూడా ఆ ఆదేశంలో ఉంది.

ఈ ఆదేశం మరోరూపంలో సైనిక పాలనకు సమ్మతి సూచకం కాదనే కొందరు వ్యాఖ్యానిస్తున్నారు.

మాస్టర్ తారాసింగ్‌పై ఆరోపణలు

విచారింప జేయవలసిందిగా శ్రీ జయప్రకాశ్‌కు అకాలీ నాయకుని అభ్యర్థన

నాభా, మే 17

అకాలీ నాయకుడు మాస్టర్ తారాసింగ్ నిన్న సాయంత్రం సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణతో కలిసి 45 నిమిషాలు చర్చలు సాగించారు.

కొందరు పంజాబ్ కాంగ్రెసు నాయకులు యిటీవల మాస్టర్ తారాసింగ్ పాకిస్థాన్‌తో లాలూచీపడి ఉద్యమాలు లేవుతున్నాడని ఆరోపించారు. ఈ ఆరోపణలను విచారించేందుకు ఒక స్వతంత్ర సంఘాన్ని నియమించేట్లు చూడవలసిందిగా మాస్టర్ తారాసింగ్ శ్రీ జయప్రకాశ్‌ను కోరారట.

ఈ విషయంలో తాను శ్రద్ధగైకొంటానని శ్రీ జయప్రకాశ్ హామీ ఇచ్చారని తెలుస్తున్నది.

గ్రామ పంచాయత్‌లకు ఆర్థిక సహాయం

సైనికాల్, మే 17

మూడవ ప్రణాళిక కాలములో గ్రామ పంచాయత్‌లకు ప్రత్యక్ష ఆర్థిక సహాయాన్ని ఇచ్చుటకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రణాళికలో రు. 28కోట్లు ప్రత్యేకింపబడనవని ప్లానింగ్ కమిషన్ సభ్యుడు శ్రీమన్ నారాయణ తెలిపాడు.

కెన్నడీకి కృశ్చేవ్ సందేశం

మెన్షికోవ్ అందజేసినవైనం

వాషింగ్టన్, మే 17

కృశ్చేవ్ సందేశాన్నొకదానిని తాను ప్రెసిడెంటు కెన్నడీకి అందజేసినట్లు రష్యా రాయబారి శ్రీ మిఖేల్ మెన్షికోవ్ నిన్న వెల్లడించారు. ప్రెసిడెంట్ కెన్నడీతో వైట్‌హౌస్‌లో 40 నిమిషాలపాటు చర్చలు జరిపి బయటికి వచ్చి ఆయన యీ విషయాన్ని చెప్పారు. ప్రెసిడెంట్ కెన్నడి ఫిబ్రవరి 22న పంపిన సందేశానికి యిది జవాబట. ప్రెసిడెంట్ కెన్నడి సందేశమేదో మెన్షికోవ్ సూచించలేదు. అమెరికా, రష్యా నాయకుల మధ్య సంప్రదింపులు జరిగే అవకాశాల విషయమై కూడ ఆయన మాట్లాడుటకు నిరాకరించారు.

ముఖ్య మంత్రి రాజీనామా ఇవ్వరు

హైద్రాబాద్, మే 17

నదీజలాల వివాదంపై అవసరమైతే ముఖ్య మంత్రి శ్రీ సంజీవయ్య రాజీనామా ఇవ్వగలరని కొన్ని పత్రికలలో ప్రచురితమైన వార్తను పబ్లిక్ వర్క్స్ మంత్రి అల్లూరి ఖండించారు.

లావోసులో మిశ్రమ ప్రభుత్వం

నామోన్ (లావోస్) మే 17

ఇక్కడ సంప్రదిస్తున్న లావోస్ ప్రతినిధివర్గాలుమూడూ మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి సూత్రప్రాయంగా అంగీకరించాయి.

జాతీయ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్‌కు 20 కోట్లు

టెక్స్‌టైల్ పరిశ్రమాభివృద్ధి పథకానికి పరపతి సౌకర్యాలకై భారతప్రభుత్వం యిచ్చే సూచన

న్యూఢిల్లీ, మే 17

టెక్స్‌టైల్ పరిశ్రమను అధునాతనం చేయు పథకానికి పరపతి సౌకర్యాలను కలిగించుటకు వీలుగా జాతీయ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్‌కు రు. 20 కోట్లను భారత ప్రభుత్వం యివ్వవచ్చని విశ్వసనీయ వర్గాలద్వారా తెలియుచున్నది.

ఈ పరిశ్రమకు మొదట రు. 10 కోట్ల వరకే లభింపజేయాలని వుద్దేశింపబడినప్పటికి పాత యంత్ర సామగ్రిని మార్చే అవసరం టెక్స్‌టైల్ పరిశ్రమలో చాలాయుంది. అదనపు సౌకర్యాల విషయంలో విదేశీ ద్రవ్య మారకం తక్కువగా యున్నందున తాను నిస్సహాయ స్థితిలో నున్నట్లు ప్రభుత్వం వాదిస్తున్నది. అయితే యిపుడు జాతీయ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ యీ పరిశ్రమకు పరపతి సౌకర్యాలు విస్తృతంగా కలిగిస్తుందని తెలిసింది. ఇదే సమయంలో యీ పరిశ్రమ తన స్వశక్తిపై విదేశాలనుండి రు. 80 కోట్ల సహాయాన్ని పొందవచ్చని ఆశింప బడుచున్నది.

ఈ మొత్తాన్ని విదేశాలనుండి రొక్క రూపంలోనైనా తీసుకోవాలి లేక సామగ్రి రూపంలోనైనా తీసుకోవాలి.

ఈ విషయంలో జపాన్ తీసుకున్న చర్య గమనించదగింది. జపాన్ భారతదేశానికివ్వ తలపెట్టిన 10 కోట్ల డాలర్లనుండి టెక్స్‌టైల్ యంత్రాల కొనుగోలుకై కొంత కేటాయింపు చేస్తుందట. జపాన్‌కు తిరిగి 7 సంవత్సరాలలో చెల్లించాలి. బ్రిటన్ నుండి టెక్స్‌టైల్ యంత్రాల కొనుగోలుకై యింతవరకు కెట్టి సహాయమూ అందలేదు. బ్రిటన్ యిచ్చు సహాయాన్ని నూతన ప్రాజెక్టులకు, ఋణముల చెల్లింపునకు ప్రభుత్వం వినియోగించుకుంటుంది.

కాంగోకు ప్రమాదకరంగా షాంబే ప్రవర్తన

అరెస్టు కారణాల్ని వివరిస్తూ కేంద్ర కాంగో మంత్రి తెలివిడి

లియోపాల్డువిల్, మే 17

మిగతా కాంగోనుండి పూర్తిగా విడివడిపోయి ఒక స్వతంత్ర దేశంగా వ్యవహరించాలని కటాంగా ప్రభుత్వం కొన్ని ఆలోచనలు చేసినట్లు కాంగో కేంద్ర ప్రభుత్వ దేశీయాంగ వ్యవహారాల మంత్రి సిరిల్ అదేలా నిన్న కాకిల్ వాట్ బిల్ సమావేశంలో వెల్లడించాడు.

ఈ ఆలోచనలకు సంబంధించిన కొన్ని పత్రాలు కాంగో ప్రభుత్వానికి లభించాయట. 1961 ఆగస్టులో కటాంగా ప్రభుత్వం కాంగోనుండి విడివడడానికి ఆలోచించిందట.

షాంబే ఆలోచనలు కాంగోకు ప్రమాదకరంగా తయారు కాగలవు కావున షాంబేను అరెస్టుచేసి అతనిపై విచారణ జరిపించాలని నిర్ణయింపబడినట్లు కాంగో మంత్రి వెల్లడించాడు.

ముఖ్యమంత్రి ప్రభృతులతో సమావేశం

రాష్ట్రప్రభుత్వ విధానంలో మార్పు ఉండబోదని మంత్రి అల్లూరి ప్రకటన

హైద్రాబాదు, మే 17

కృష్ణా గోదావరి నదీ జలాల కమిషన్ చైర్‌మన్ ఎన్. డి. గుల్హాతి ఇతర సభ్యులు నదీ జలాల వివాదంపై ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంతో ప్రాథమిక సంప్రదింపుల జరుపుటకు నేడు ఇక్కడికి వచ్చారు.

ఈ కమిషన్ మైసూరు, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌లందు యీ వివాద సందర్భంగా పర్యటిస్తున్నది. కృష్ణాగోదావరి నదులలో లభించే మిగులునీరు మదింపుచేయుటకు ఈ కమిషన్ కేంద్ర ప్రభుత్వముచే నియమింపబడినది,

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, పబ్లిక్ వర్క్స్‌మంత్రి అల్లూరి సత్యనారాయణరాజు, ప్లానింగ్ మంత్రి పి. రంగారెడ్డి గారలను నేడు కృష్ణా గోదావరి కమిషన్ చైర్‌మన్ ఎన్.డి. గుల్హాతి, సభ్యులు డా॥ ఆర్. సి. హాన్ కేంద్ర జలవిద్యుచ్ఛక్తి కమిషన్ డైరెక్టర్, డి. డి. తైని కలిశారు

ఈకమిషన్ నియామక సందర్భములో భారత ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశును సంప్రదించకపోయినా ఈ కమిషన్ పరిశీలనాంశాలేమిటో రాష్ట్రప్రభుత్వానికి తెలుపబడకపోయినా ఈ కమిషన్‌కు అవసరమైన సాంకేతిక వివరాలు అందివ్వబడగలవని తెలుస్తున్నది.

ఈకమిషన్ నేడు రాష్ట్ర ప్రధాన ఇంజినీర్ మరియు ఇతర సాంకేతిక నిపుణుల కలసి మాట్లాడినది.

ఢిల్లీకి 21 వ తేదీన బయలుదేరే ముందు కమిషన్ సభ్యులు మే 18 న ఇచ్చంపల్లి వెళ్ళగలరు.

శ్రీఅల్లూరి సత్యనారాయణరాజు ఈసాయంత్రం పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ నదీజలాల వివాదంపై రాష్ట్ర ప్రభుత్వ వైఖరిలో మార్పు లేదన్నారు. రాష్ట్రంలోని అన్ని పార్టీలు ప్రభుత్వ విధానాన్ని బలపరుస్తున్నాయని 1951 ఒప్పందానికి కట్టుబడి ఉండాలని అంటున్నాయని తెలిపారు.

1951 ఒప్పందాన్ని మార్చడానికి ఈ కమిషన్ నియమింపబడలేదని కేంద్ర విద్యుచ్ఛక్తి, ఇరిగేషన్ ఉపమంత్రి సైఫుద్దీన్ సోజ్ హామీ చేసిన ప్రకటనపై సంతృప్తి నిప్రకటిస్తూ భారత ప్రభుత్వం ఈ విధానానికే కట్టుబడి ఉండాలని కోరారు, మిగతా రాష్ట్రాల ఒప్పించాలన్నారు.

శ్రీశైలం, పోచంపాడుప్రాజెక్టులు పూర్తి దేశ ప్రయోజనాల దృష్ట్యా అవసరమని వీని పనిని ఆపాలనడం మంచిది కాదని కావున కేంద్రం ఈ పని ఆపివేయబడకుండ చూడాలని అభ్యర్థించారు.

ఎగువసీలేరు ప్రాజెక్టును గూర్చి రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి పి. డబ్ల్యు. డి. సెక్రెటరీ, విద్యుచ్ఛక్తి శాఖ చీఫ్ ఇంజినీర్‌లను భువనేశ్వర్‌కు పంపి ఒరిస్సా - ఆంధ్ర ప్రభుత్వాల మధ్య ఏర్పడిన పేచీని పరిష్కరించుటకు కృషిచేయగలదని శ్రీ అల్లూరి సూచించారు.

మద్యనిషేధంపై నిరశనదీక్ష

హైద్రాబాద్, మే 17

ప్రభుత్వ మద్యనిషేధ విధానము లోసభాయిష్మగాఉన్నందువల్లదానిని సవరించి సక్రమంగా అమలు జరుపవలసినదిగా కోరుతూ కృష్ణాజిల్లా మండవల్లి గ్రామపు మానేపల్లి మల్లికార్జునుడు నిరశనదీక్షను ప్రారంభించాడు.

దక్కన్ న్యూస్ సర్వీస్ సంపాదకుని మృతి

హైద్రాబాద్, మే 17

దక్కన్ న్యూస్ సర్వీస్ ఎడిటర్ ఇమామ్ బేగ్ రోనఫ్ నేటి మధ్యాహ్నం హృదయ చలన మాగిపోయి మరణించాడు.

గోవా స్వాతంత్ర్యోద్యమ నాయకుడు శ్రీ మనోహరకృష్ణ ఆత్మార్పణం

సంఘర్షణ సమయంలో

బెల్గాం, మే 17

అజ్ఞాతవాసంలో వుండి పంజిం ప్రాంతంలో గోవాస్వాతంత్ర్యోద్యమ పోరాటాన్ని సాగిస్తున్న నాయకుడు, ప్రముఖ కార్యకర్త శ్రీ మనోహర్ కృష్ణ పెండార్కర్ యీ నెల 19 న చించోలిమ్ తాలూకాకు చెందిన ఒక కుగ్రామంలో జరిగిన కాల్పులు కారణముగా గాయపడి దివంగతులయ్యారని ఆయనను శ్వేత సైనికు డొకడు పొట్టన పెటుకొన్నాడని విశ్వసనీయ వర్గాలద్వారా నిన్న యిక్కడికి చేరిన వార్తలవల్ల తెలుస్తున్నది.

ఈ పోరాటంలో శ్వేత జాతికి చెందిన కొందరు సైనికాధికారులు మృతిచెందారని పలువురు గాయపడ్డారని వీరంతా గతవారంలో మొరేలిం ప్రాంతంలో జీపునందు ప్రయాణిస్తుండగా యిది జరిగినదని వార్తలలో పేర్కొన బడినది.

సైనికులకు ఉద్యమ వాదులకు మధ్యసాగిన ఎదురు చాదులలో శ్రీ పెండార్కర్ గ్రెనేడ్ దెబ్బకు తీవ్రమైన గాయాలకు గురి అయినారని, ఆ పరిస్థితులలో ఆయనను గెరిల్లాలు వైద్య చికిత్స నిమిత్తం వైద్యుని వద్దకు తీసుకుపోవటం జరిగిందని వైద్యుడు యీ నాయకుని ప్రాణాలు కాపాడడానికి చేయ తగినంత సేవ చేశాడని కాని లాభించలేదని వార్తలలో చెప్పబడింది. శ్రీ పెండార్కర్‌కు మర్నాడు అంత్యక్రియలు జరిగాయట.

గోవా వారోత్సవం

న్యూఢిల్లీ, మే 17

జూన్ 11 నుండి 18 వరకు దేశమంతటా గోవా విమోచనకై వారోత్సవాన్ని జరుపాలని గోవా జాతీయోద్యమ కమిటీ పిలుపు ఇచ్చింది.

వరంగల్ మున్సిపాలిటీ వివాదం

కొందరు సభ్యుల ఎన్నికపై హైకోర్టులో రిట్ పిటిషన్

హైద్రాబాద్, మే 17

వరంగల్ నగరమున్సిపాలిటీకి రాజన్ బాబు మరో తొమ్మండుగురు ఎన్నిక అవడం చెల్లదనడంటూ పెట్టుకున్న రిట్ పిటిషన్‌ను ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచి విచారణకు తీసుకున్నది.

వరంగల్ మున్సిపాలిటీ ఈపరిస్థితులలోసమావేశంకాకూడదని స్టేఆర్డర్ గూడా ఇవ్వబడింది

వరంగల్ మున్సిపల్ కమిటీ సభ్యులుగా ఉంటూ తిరిగి వీరు ఎన్నికైనందున వీరి ఎన్నిక చెల్లనేరదంటూ పి. సుదర్శన్ రెడ్డి మరో తొమ్మిదిమంది ఈరిట్ పిటిషన్‌లో తమ అభ్యంతరాన్ని తెలిపారు.

రష్యా ప్రభుత్వ స్కాలరుషిప్పులు

దరఖాస్తులు సంవే గడువు జూన్ 30

న్యూఢిల్లీ, మే 17

ప్రాతిపదిక విజ్ఞానశాస్త్రాలు, ఇంజినీరింగు, సాంకేతిక శాస్త్రం, వ్యవసాయ, వైద్య శాస్త్రాలలో పోస్టు గ్రాడ్యుయేటు విద్యకు లేక పరిశోధనలకు 1961-62లో సోవియెటు ప్రభుత్వం యివ్వదల్చిన 40 విద్యార్థి వేతనాలకూ భారత ప్రభుత్వం భారతీయులనుంచి దరఖాస్తులుకోరుతున్నది

ఒక్కొక్క స్కాలరుషిప్పు విలువ నెలకు 1000-1500 రూబుళ్ళు (సుమారు 476-714 రూపాయలు). బోధనారుసుము చెల్లించ నవసరం లేదు. ఉచితవైద్యసహాయం, పుస్తకాలకు తదితర అలవెన్సులు యిస్తారు. స్కాలరుషిప్పు గడువు రెండు నుంచి మూడేళ్ళ వరకూ వుంటుంది.

అభ్యర్థుల వయస్సు 1961 సెప్టెంబరు 1వ తేదీనాటికి 30 సంవత్సరాలు మించివుండరాదు.

ఈక్రింది అర్హతలు కలిగివుండాలి; విజ్ఞానశాస్త్రం, వ్యవసాయ శాస్త్రం కోర్సులకు మొదటి తరగతి యం. ఏ, డిగ్రీ లేక అందుకు సమానమైనఅర్హత వుండాలి. ఇంజినీరింగు, సాంకేతిక శాస్త్రం, వైద్య విద్యా కోర్సులకు మొదటి తరగతి బ్యాచులర్సు డిగ్రీ, కనీసం రెండేళ్ల బోధనానుభవం లేక పరిశోధనానుభవం వుండాలి.

దరఖాస్తులు 1961 జూన్ 30లోగా యీక్రింది చిరునామాకు పంపాలి. కేంద్ర వైజ్ఞానిక పరిశోధనలు: సాంస్కృతిక వ్యవహారాలు మంత్రిత్వశాఖ, సెక్షను సి.యస్. 1,2 డబ్ల్యు5, "ఎ" బ్లాకు, కర్జన్ రోడ్డు బారాక్సు, న్యూఢిల్లీ-1.

కృశ్చేవ్-కెన్నడీ సమావేశం

వియన్నా, మే 17

కృశ్చేవ్-కెన్నడి సమావేశం వియన్నాలో జూన్ 4, 5 తేదీలలో జరుగగలదని అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది.

ద్విసభ్య నియోజక వర్గాల రద్దు

హైద్రాబాదు, మే 17

1931 వ సంవత్సరపు ద్విసభ్య నియోజక వర్గాల (రద్దు)చట్టం క్రింద ఎన్నికల కమిషను ఆంధ్రప్రదేశ్‌లోని శాసన సభ, లోకసభ నియోజక వర్గాల విభజనకు సంబంధించి, 1961 మే 12 వ తేదీన జారీ అయిన భారత ప్రభుత్వ గెజెటు అసాధారణ సంచికలో తన ప్రతిపాదనలు ప్రకటించింది. ఈ ప్రకటన అదే తేదీన వెలువడిన ఆంధ్రప్రదేశ్ గెజెటు అసాధారణ సంచికలోనూ, కొన్ని పత్రికలలోను ప్రకటించబడింది. ఎన్నికల కమిషన్ గావించిన ప్రతిపాదనలకు ఎవరైనా అభ్యంతరాలను గాని, సూచనలను గాని చేయదలిస్తే వాటిని 1961 జూన్ 12 వ తేదీ వరకు కొత్తఢిల్లీ, బొరంగ తేబు రోడ్డులోని ఎన్నికల కమిషను (నెం.1), కార్యాలయానికి పంపించవలెను.

బోధన్, గద్వాల మున్సిపల్ కాంగ్రెస్ పార్టీలు

20, 21 తేదీలలో కార్యవర్గం ఎన్నిక

హైద్రాబాద్, మే 17

బోధన్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఈనెల 21న సాయంత్రం 4గంటలకు బోధన్‌లో సమావేశమై పార్టీ నాయకుని ఇతర కార్యవర్గాన్ని ఎన్నుకొంటుంది. గద్వాల పట్టణ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీగూడా ఈ నెల 20న సాయంత్రం నాల్గుగంటలకు గద్వాలలో సమావేశమై పార్టీనాయకుని మిగతా కార్యవర్గాన్ని ఎన్నుకోగలదు.

నిజాంసాగర్, జహీరాబాద్‌లకు డిలక్స్ సర్వీసు

బోధన్, బీదర్‌లవరకూపొడిగించేందుకు ఆలోచన

హైద్రాబాద్, మే 17

ప్రయాణీకుల డిమాండును తీర్చే నిమిత్తం రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌వారు మే 19 నుండి నిజాంసాగర్‌కు డిలక్స్ బస్ సర్వీసును ప్రారంభిస్తున్నారు. మే 19 ఉదయం 7-30 లకు మొదటి డిలక్స్ బస్సు హైద్రాబాద్‌నుండి బయలుదేరి 11-2 లకు నిజాంసాగర్ చేరుతుంది. మళ్ళీ ఆ బస్సు 3 గంటలకు నిజాంసాగర్‌లో బయలుదేరి 6-40 లకు హైద్రాబాద్ చేరుతుంది.

ఈ బస్సు రాణీగంజ్, సంగారెడ్డి, జోగిపేట, శంకరంపేట్లల్లో ఆగుతుంది. హైద్రాబాద్‌నుండి నిజాంసాగర్‌కు రేటు రు. 5-80 లు.

త్వరలోనే యీ డిలక్స్ సర్వీసును బోధన్‌వరకూ పెంచేందుకు కార్పొరేషన్ ఆలోచిస్తున్నది.

ఈ రూటులో ఇప్పుడు ఉదయం 6-30 (ఎక్స్‌ప్రెస్), 8-45, మధ్యాహ్నం 12-00. సాయంత్రం 3-30 లకు హైద్రాబాద్ నుండి 7-15, 1-00 (ఎక్స్‌ప్రెస్), 3-00, 4-00లకు నిజాంసాగర్ నుండి బయలుదేరే బస్సులు మామూలుగానే నడుస్తాయి.

జహీరాబాదుకు డిలక్స్ సర్వీసు

హైద్రాబాద్‌నుండి జహీరాబాదుకు కూడా మే 19 నుండి డిలక్స్ బస్ సర్వీసు ప్రారంభింప బడుతున్నది. హైద్రాబాద్‌లో ఉదయం 8-30 లకు బయలుదేరే బస్సు జహీరాబాద్‌కు 11-35 లకు చేరుతుంది. తిరిగి ఆ బస్సు జహీరాబాద్‌లో 4.55 లకు బయలుదేరి హైద్రాబాద్‌కు రాత్రి 8 గంటలకు చేరుతుంది. ఈ బస్సు రాణీగంజ్, సంగారెడ్డి, సదాశివపేట్లల్లో ఆగుతుంది. హైద్రాబాద్‌నుండి జహీరాబాద్‌కు రేటు రు. 4-20 లు.

ఈ సర్వీసును బీదర్ వరకూ పొడిగించాలన్న ఆలోచనకూడా ఉన్నది.

ఉదయం 3-00, 8-00, 9-30, 12-30, 2-30, 4-30 లకు బయలుదేరే జహీరాబాద్ బస్సులు, తిరిగి అక్కడినుండి 6-00, 8-00, 10-30, 2-30, 5-30లకు బయలుదేరే బస్సులు మామూలుగానే నడుస్తాయి.

పాలిటెక్నిక్ మార్పిడిపై నిరశన దీక్ష

హైద్రాబాదు, మే 17

పుయ్యూరు పాలిటెక్నిక్ ఇన్‌స్టిట్యూట్‌ను విజయవాడకు మార్చినందుకు ఆక్షేపణ సూచకంగా గన్నవరం తాలూకాలోని గోపువాని పాలెంవాసి కొల్లి రామకుమార వర్మ నిరశనదీక్షను పూనాడు.

ఫిల్ము సెన్సార్ బోర్డు

మద్రాసుప్రాంతీయ సలహా సంఘం

న్యూఢిల్లీ, మే 17

మద్రాసులోని కేంద్ర ఫిల్ము సెన్సార్ బోర్డు సలహా సంఘం సభ్యులుగా శ్రీ టి. ఎన్. సి. శ్రీనివాస వరదాచార్య, శ్రీ ఎన్. వెంకట్రావు, శ్రీ వి. ఎస్. శంకరన్‌గార్లను కేంద్ర ప్రభుత్వము తిరిగి నియమించినది. శ్రీ వరదాచార్య, శ్రీ వెంకట్రావుగార్లు ఏప్రిల్ 3 వ తేదీ నుండి, శ్రీ శంకరన్ మే 21 వ తేదీ నుంచి రెండేళ్ళపాటు సభ్యత్వం వహిస్తారు.

శ్రీ అహమ్మదు మొహియొద్దీన్

హైద్రాబాద్, మే 17

నిన్న నగరం చేరుకొన్న కేంద్ర పౌర విమానయాన శాఖ ఉపమంత్రి శ్రీ అహమ్మద్ మొహియుద్దీన్ ఈవేళ ఉదయం జిల్లా పరిషత్సమావేశానికి హాజరైనారు.

కేంద్ర ఉపమంత్రి రేపు ఉదయం 9గంటలకు మేడ్చెల్ పంచాయితీసమితిని, ఎల్లుండి హైద్రాబాద్‌కు సమీపంలోఉన్న చెవెలా బ్లాకు సమితిని సందర్శిస్తారు.

శ్రీ మొహియుద్దీన్ మే 21వ తేదీ సాయంత్రం విమానంలో బొంబాయికి వెళ్లుతారు.

ప్రఖ్యాత వాగ్గేయకారుని నిర్యాణం

మద్రాసు మే 17

ప్రఖ్యాత సంగీత విద్వాంసులు వందలాది కృతుల రచించినట్టి ప్రొఫెసర్ కె. వాసుదేవాచార్ (మైసూర్) నేటి రాత్రి అడయార్‌లో పరమపదించారు, వీరి వయస్సు 97 సంవత్సరాలు.

దుర్గాపూర్ ఎ.ఐ.సి.సి. సమావేశం

ఈ నెల 28, 29 తేదీలలో

న్యూఢిల్లీ, మే 17

దుర్గాపూర్‌లో జరుగవలసిన ఎ.ఐ.సి.సి. సమావేశం ఈద్ కారణంగా ఒకరోజు ఆలస్యంగా ప్రారంభ మవుతుంది. ఇది ఈనెల 28, 29 తేదీలలో జరుగగలదుకాంగ్రెస్ కార్యవర్గం27వ తేదీన సమావేశ మవుతుంది.

బహుమతిబాండ్ల 4 వ లాటరీ

జూన్ 1 వ తేదీ ఉ॥ 10 గం॥

హైద్రాబాద్, మే 17

భారత ప్రభుత్వ బహుమతిబాండ్ల 4 వ లాటరీ 1961 జూన్ 1 వ తేదీ ఉదయం 10 గంటలకు హైద్రాబాదు నగరంలోని జ్యూబిలీ హాలులో జరుగుతుంది.

వికారాబాదు వద్ద ప్రణాళికా ప్రదర్శన

హైద్రాబాదు, మే 17

పంచవర్ష ప్రణాళికలకు సంబంధించిన వివిధ కార్యక్రమాలను గురించి ప్రజలకు తెలియచేసేందుకై 1961 మే 19 వ తేదీ నుండి 25వ తేదీవరకు వికారాబాదు వద్ద జిల్లా పరిషత్తు హైస్కూలులో ఒక ప్రదర్శన ఏర్పాటు చేస్తారు.

రేడియో సమాచార మంత్రిత్వశాఖ వారు ఏర్పాటు చేస్తున్న ఈ ప్రదర్శనలో జాగ్రత్తగా ఏరికూర్చిన రంగురంగుల చార్టులు, ఫొటోలు పటాలద్వారా ప్రణాళికలమూలముగా సాధించిన వివిధ విజయాలు, ప్రణాళికా లక్ష్యాలను ప్రజలకు విశదపరుస్తారు.

ఈ ప్రదర్శనను ప్రతిరోజు సాయంత్రము 4 గంటలనుండి రాత్రి 8-30 గంటలవరకు తెరిచి ఉంచుతారు. ప్రవేశ రుసుమేమీలేదు. ప్రజలందరూ రావచ్చును. ప్రదర్శన ఆవరణలోనే చలన చిత్ర ప్రదర్శనలు కూడా ఏర్పాటుచేస్తున్నారు.

రాష్ట్ర పౌర రవాణా వసతుల సంస్థ

ఆంధ్రప్రదేశ్ పౌర రవాణావసతుల సంస్థ నగరపోలీసు డిప్యూటీ కమిషనర్ (ట్రాఫిక్)కు అందచేసిన ఒక మెమొరాండంలో ప్రజల సౌకర్యార్థం నగరంలో నడుపబడుతున్న (రవాణాకుసంబంధించిన) వాహనాలకు చెందిన యజమానులు సిబ్బంది యెదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకురావటం జరిగింది.

వాహనాలకు సంబంధించిన లైసెన్సుల పొడిగింపు సమయంలో దరఖాస్తులకు రూపాయిస్టాంపును అంటించాలన్న నిబంధనను తొలగించాలని, ఎద్దుబండ్లు టాంగాలు మూడుచక్రాల వాహనాల లైసెన్సులు రెన్యూ చేసే సమయంలో క్రిందటి సంవత్సరంవరకు అమలులో వున్న పద్ధతినివర్తింపచేయాలని లైసెన్సులను పొడిగింపుచేసే గడువును జూన్ 15 కు పెంచాలని మెమొరాండంలో అభ్యర్థించింది.

మున్సిపల్ కాంగ్రెస్ పార్టీల ఏర్పాటునకై సమావేశాలు

8 మున్సిపాల్టీలకు సంబంధించి తేదీల ప్రకటన

హైద్రాబాద్, మే 17

తెలంగాణలోని 17 మున్సిపాల్టీలలో మున్సిపల్ కాంగ్రెస్ పార్టీలను యేర్పాటు చేయాలని ప్రదేశ్ కాంగ్రెస్ నిర్ణయించింది. ఇలా యేర్పాటు చేయబడు మున్సిపల్ కాంగ్రెస్ పార్టీలు ఎన్నికైన కాంగ్రెస్ వారితోను, శపథపత్రంపై సంతకం చేయు కాంగ్రెసేతరులతోనుకూడియుంటాయి.

ఈనిర్ణయాన్ని పురస్కరించుకొని పార్టీస్థాయిలో నాయక, ఉపనాయకుల ఎన్నికను, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక వర్గం ఎన్నికను పర్యవేక్షించుటకు ప్రదేశ్ కాంగ్రెస్ పరిశీలకులను యేర్పాటుచేసింది. పార్టీ స్థాయిలో ఎన్నుకోబడిన నాయక, ఉపనాయకులు మున్సిపాల్టీ అధ్యక్ష, ఉపాధ్యక్ష పదవులకు కాంగ్రెస్ పార్టీ అధికారసభ్యులుగా నుంటారు. మున్సిపాల్టీల అధికార సమావేశాలు జరుగుటకు పూర్వమే ప్రదేశ్ కాంగ్రెస్చే నియమితులయిన పరిశీలకులు తమకు ప్రత్యేకింపబడిన మున్సిపాల్టీలను దర్శిస్తారు. మున్సిపల్ కాంగ్రెస్ పార్టీల సమావేశాలలో పి.సి.సి. పరిశీలకులు అనుసరించుటకై ఒక కార్యక్రమము రూపొందించబడింది. దాని ప్రకారం వారు మొదట మున్సిపాల్టీలకు ఎన్నికయినఅభ్యర్థులెవరో అందుకాంగ్రెస్ వారెవరో శపథపత్రంపై సంతకాలు చేసి కాంగ్రెస్ వారు కాదలచుకున్న వారెవరో తెలుసుకోవాలి. శపథపత్రాలను పరిశీలించిన తరువాత పరిశీలకులు తమకు సంతృప్తికరముగా యున్నవారిని కాంగ్రెస్ మున్సిపల్ పార్టీలో నూతన సభ్యులుగా చేర్చుకుంటారు. పరిశీలకుల నిర్ణయాలకు వ్యతిరేకముగా యేవైనఅభ్యంతరాలు ఉంటే ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు పరిశీలిస్తారు. వారినిర్ణయమే తుది నిర్ణయం కాగలదు.

పార్టీసభ్యుల సమావేశానికై పరిశీలకులు తేదీలను నిర్ణయించి పార్టీలను యేర్పాటుచేసి నాయక, ఉపనాయక, కార్యవర్గ ఎన్నికలు నిర్వహిస్తారు. పార్టీ యేర్పాటయినట్లు కూడ పరిశీలకులు ప్రకటించుటకు అధికారం కలిగియున్నారు. పరిశీలకులు మున్సిపాల్టీలసమావేశాలు జరుగుటకు పూర్వమే తమ నిర్ణయాలను ప్రకటిస్తారు.

ఇంతవరకు 8 మున్సిపాల్టీల కాంగ్రెస్ పార్టీల సమావేశాలకై తేదీలు యీ దిగువ ప్రకారం ప్రకటింపబడినవి.

సూర్యాపేట: మే 21 సాయంత్రం 5 గంటలకు, వరంగల్ మే 19 సాయంత్రం 4 గంటలకు, నిజామాబాద్: మే 18 ఉదయం 11 గంటలకు బోధన్: మే 18 సాయంత్రం 6 గంటలకు, కరీంనగర్: మే 21 సాయంత్రం 5 గంటలకు, సిద్దిపేట: మే 21 సాయంత్రం 4 గంటలకు, మెదక్: 21 మే సాయంత్రం 3 గంటలకు, నిర్మల్: మే 20 సాయంత్రం 6 గంటలకు.

మిగతా మున్సిపాల్టీల విషయమై తరువాత ప్రకటన జరుగుతుంది.

రష్యా కళాకారుడు వ్రాసిన రవీంద్రుని చిత్రం

జాతీయచిత్రకళాప్రదర్శనశాలకు బహూకరణ

న్యూఢిల్లీ, మే 17

రష్యన్ చిత్రకారుడు క్రిష్టోఫోవా వ్రాసిన రవీంద్రనాథ్ టాగూర్ చిత్రపటాన్ని ఇండియాలోని భారతీయ రష్యా రాయబారి శ్రీ ఐ. ఏ. బెరెడ్నోవ్ నిన్న జాతీయ ఆధునిక చిత్రకళా ప్రదర్శనశాలకు బహూకరించారు.

వైజ్ఞానిక పరిశోధనా, సాంస్కృతిక వ్యవహారాలమంత్రి శ్రీ హుమాయూన్ కబీర్ ప్రాచ్యాన సచివాలయములో తన గదిలో ప్రదర్శనశాల తరపున ఈ వస్తువును స్వీకరించారు.

అనిల్ బేరింగ్ స్టోర్స్

163, నారాయణ్ ధారువీధి, బొంబాయి-3.

ఫోన్:28552 గ్రామ్స్:చీఫ్ స్టోర్స్

అధికారము పొందిన స్టాకిస్టులు

ఎస్.కె.ఎఫ్ & ఎన్.బి.సి. బేరింగ్స్

ఇంగ్లీషులో సంప్రదించండి.

ప్లవ సం॥ అధిక జ్యేష్ఠము॥ చవితి రా. 1-26 ఆర్ద్రా రా. 8-52 వర్జ్యము లేదు (శాలివాహన శకము: 28-2-1883) 18-5-1961 గురువారము

"ఉదయమగు సూర్యుం గనుఁగొను టొప్ప దన్య వనిత నగ్నయై యుండంగ వలదు చూడఁ దనపురీషంబు చూచుట ధరణినాథ కీడు నిజ పాప గుప్తి యకృత్య మరయ."

— భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

18 మే 1961

గురు వారము

ముస్లిం లీగు రాజకీయాలు

కొంత కాలమునుండి తిరిగి ముస్లింలీగు తలయెత్తి భారత రాజకీయ రంగములో కల్లోలము వ్యాపింపజేయుటకు ప్రయత్నము గావించుచున్నది. దేశ సమైక్యతను, భద్రతను దృష్టిలో నుంచుకొని, భారత పౌరులెల్లరును యీ విషయమై సావధానముగా నుండవలసిన అవశ్యకత కలదు. దేశములో ముస్లింలీగు మనస్తత్వముగల శక్తులను సమీకరించుటకు జరుగుచున్న ప్రయత్నాలు జాతికి అత్యంత హానికరములను సత్యము సకాలములో గమనించి అప్రమత్తతతో నుండవలసి యున్నది. ముస్లింలీగుతోపాటు దానికి తోబుట్టువైన మజ్లిస్ ఇత్తెహాదుల్ ముసల్మీన్వంటి సంస్థ విజృంభించుటకు ప్రయత్నించుచున్నది. సమాజములో మతవిద్వేషమును వ్యాపింపజేసి, సంక్షోభమును కలుగజేయు ప్రయత్నాలను యెంతమాత్రమును సహించుటకు వీలులేదు. శాంతి భద్రతలకు భంగము కలిగించు శక్తుల విజృంభణను సకాలములో అరికట్టవలసియుండును.

ముస్లింలీగు, మజ్లిస్ ఇత్తెహాదుల్ ముస్లిమీనువంటి సంస్థలు పరస్పర సహకారముతో చెలరేగుటకు ప్రయత్నాలు గావించుచున్నవి. హైద్రాబాదు నగరములో మ్యునిసిపల్ యెన్నికలు జరిగినప్పుడు, మజ్లిస్ పక్షాన పనిచేయుటకు ముస్లింలీగు నాయకులు రంగములో ప్రవేశించిన సత్యము అందరికి తెలిసియే యున్నది. భారతదేశ చరిత్రలో ముస్లింలీగు నిర్వహించిన పాత్రగూడ అందరికి తెలిసియేయున్నది. భారత స్వాతంత్ర్యోద్యమమును విచ్ఛిన్నము గావించుటకును, జాతీయశక్తులను వెన్నులో బొడుచుటకును ప్రయత్నించి, అందులో సఫలము కానందువలన దేశమును రెండు ముక్కలుగా జేయు ఉద్యమమును ప్రారంభించి దానిని సాధించిన ముస్లింలీగును భారత రాజకీయ రంగములో యెంతమాత్రమును సహించుటకు వీలులేదు. భారత యూనియన్లో స్వతంత్ర హైద్రాబాదుస్థాపనకు కృషిజేసి, దోపిడీలు, హత్యలు అసంఖ్యాకముగా గావించి, అరాజకము వ్యాపింపజేసిన రజాకారు సంస్థయైన మజ్లిస్ ఇత్తెహాదుల్ ముసల్మీన్ కార్యకలాపాలు యెవరును మరచిపోజాలరు. తిరిగి యీ శక్తులు యీ నాడు అల్పసంఖ్యాకుల పేరుతో మరల తలయెత్తినచో భారత జాతీయతకు, దేశసమైక్యతకు, శాంతిభద్రతలకుభంగము కలిగించగల ఘోర ప్రమాదము కలదను సత్యము నిర్వివాదాస్పదమైనది ప్రత్యేక మతప్రాతిపదికమీద యేర్పాటు చేయబడు సంస్థలు రాజకీయ రంగములో ప్రవేశించుట అత్యంత అనర్థదాయకమని మన అనుభవము యెలుగెత్తి చాటుచున్నది. ఈ సంస్థల నాయకులు పైకి యెన్నికల్లబొల్లి మాటలుచెప్పి తమ ఉద్దేశాలు దాచుటకు ప్రయత్నించి నప్పటికిని, యెవరును మోసపోజాలరని వారు గ్రహించవలసి యుండును.

ఈ సంస్థలవలన ముస్లిం ప్రజానీకానికి యేవిధమైన మేలు కలుగజాలదను సత్యమును భారత ముస్లింలు గ్రహించవలసి యుండును. కొందరు నాయకులు సమాజములో విద్వేషాలను వ్యాపింపజేసి, స్వార్థ ప్రయోజనాలను సాధించుకొని దేశానికి హాని కలుగజేయుటకు మాత్రమే యీసంస్థలు ఉపయోగపడగలవు. అందుచేత భారత ముస్లింలు యిటువంటి ప్రచారాలకు మోసపోక, సత్యమును గ్రహించి, యీ చర్యలనుఅరికట్టవలసియుండును. ఈమధ్య కొందరు వ్యక్తులు అఖిల భారత స్థాయిలో ముస్లిం లైన పార్లమెంటు సభ్యుల యొక్కయు, శాసన సభ్యుల యొక్కయు ప్రత్యేక సమావేశము జరుపదలచినట్లును, యీ విషయమై వారు ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూకు తెలియజేసినట్లును, ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ యీ ప్రయత్నమును నిరసించినట్లును పత్రికలలోని వార్తలు తెలుపుచున్నవి. ఈ ప్రత్యేక సమావేశాలు అత్యంత హానికరములు. ముస్లింలీగువంటి సంస్థలు తలయెత్తుటవలన ముస్లింలకు యెటువంటి ఉపకారము కలుగజాలదు. ఈ సంస్థలు ముస్లింలకు చేయగలిగిన మేలు యేమియునులేదు. దేశానికి అనర్థకము, హాని కలుగజేసి, సంక్షోభము వ్యాపింపజేయుటయే యిటువంటి సంస్థల ఉద్దేశము. అందుచేత జాతీయ సమైక్యతను, శాంతి భద్రతలను దృష్టిలో నుంచుకొని విచ్ఛిన్నకరమైన యిటువంటి శక్తుల విషయమై అప్రమత్తతతోనుండి, వాని విజృంభణను సకాలములో అరికట్టుటకు కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు గట్టి చర్యలను తీసికొనవలసియుండును.

అఖిల భారత యువక సమాఖ్య ద్వితీయ సమావేశం

పెక్కు యువక సంస్థలు పాల్గొనుచున్న వైనం

హైద్రాబాద్, మే 17

అఖిల భారత యువక సమాఖ్య ద్వితీయ సమావేశంలో పంచవర్ష యువక సమాఖ్య ప్రతినిధులు, రష్యా ప్రతినిధులు పాల్గొనగలరని తెలియుచున్నది. ఈ సమావేశాన్ని మే 19 నుండి 21 వరకు రాజ్‌కోట్‌లోని సరోజినీదేవి హాల్‌లో జరుపుటకు సన్నాహాలు జరుగుచున్నవి. ప్రతిరోజు రాత్రి 9 గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాలుంటాయి.

అఖిల భారత యూత్ కాంగ్రెస్, భారత్ యువక్ సమాజ్, అఖిల భారత విద్యార్థులసమాఖ్య, సోషలిస్టు యూత్ లీగ్, అఖిల భారత పేజ్ యూనియన్ కాంగ్రెస్, అఖిలభారత కిసాన్ సభ, భారత జాతీయ స్త్రీల సమాఖ్యలు కూడ యీ సమావేశమునకు తమ తమ ప్రతినిధులను పంపవలసిందిగా కోరబడినవి.

ఎట్టకేలకు జెనీవా సమావేశ ప్రారంభం

వియన్‌టైన్ ప్రభుత్వ ప్రతినిధి వర్గం బాయికాట్

జెనీవా, మే 17

14 రాజ్యాల లావోస్ అంతర్జాతీయ సమావేశం 4 దినాలు ఆలస్యంగా గతరాత్రి ప్రారంభమైంది. దక్షిణపక్ష లావోస్ ప్రభుత్వ ప్రతినిధివర్గం సమావేశాన్ని బాయికాట్ చేసింది దక్షిణ వీట్నాం తాయిలాండ్ ప్రతినిధివర్గాలు ఇంకా జెనీవా చేరుకోనందున నిన్న 12 రాజ్యాల ప్రతినిధివర్గాలతోనే సమావేశం ప్రారంభించబడింది.

వామపక్షపాథెట్ లావో ప్రతినిధి వర్గం, తటస్థవాద మాజీప్రధాని ప్రతినిధివర్గం రెండూ సమావేశంలో లావోస్‌తరపున పాల్గొన్నాయి. ఈ రెండు ప్రతినిధివర్గాలతో సమాన స్థాయిలో వ్యవహరించడానికి ఇష్టం లేనందున లోనోం ప్రభుత్వ ప్రతినిధి వర్గం సమావేశానికి హాజరుకాలేదు.

గతరాత్రి ప్రారంభమైన జెనీవా సమావేశానికి హాజరైన దేశాలు ఇవి: బ్రిటన్, రష్యా, బర్మా, కాంబోడియా, కెనడా, చైనా, ఉత్తర వీట్నాం, ఫ్రాన్స్, ఇండియా, లావోస్, పోలెండ్, అమెరికా.

నిన్న ప్రారంభ సమావేశంలో కాంబోడియా అధిపతి ప్రిన్స్ నరోదం సిహనౌక్, బ్రిటిష్ విదేశాంగమంత్రి లార్డ్ హోం, చైనా విదేశాంగమంత్రి మార్షల్ చెన్‌యీలు ప్రసంగించారు. ముగ్గురూ తటస్థ లావోస్ నిర్మాణాన్నే కోరారు. తటస్థ లావోస్‌నిర్మాణాన్నే కోరుతూ గోమికో, రస్క్‌లు నేడు ప్రసంగించగలరని తెలుస్తున్నది.

వియంటైన్ ప్రభుత్వంనుండి ఉత్తర్వులు చేరితేతప్ప తాము సమావేశంలో పాల్గొబోమని లోనోం ప్రభుత్వ ప్రతినిధివర్గం తెలిపింది.

చైనా విదేశాంగమంత్రి మార్షల్ చెన్‌యీ ప్రసంగిస్తూ అమెరికా విధానాన్ని దుయ్యబట్టాడని తెలుస్తున్నది. సీటోఏర్పాటువల్ల 1954 ఒప్పందం అంశాలు ఉల్లంఘించబడినట్లేనని ఆతడన్నాడు.

అమెరికా ఉపాధ్యక్షుడు లిండా జాన్సన్ ప్రారంభించిన ఆగ్నేయాసియా, దూరప్రాచ్యాల పర్యటనవల్ల శాంతికి ఎంతోభంగం వాటిల్లుతుందని మార్షల్ చెన్‌యీ అన్నాడని కూడా తెలుస్తున్నది.

తిరిగి లావోస్‌లో పోరాటం?

జియాంగ్ ఖువాంగ్‌కు 20 మైళ్ళ దక్షిణానగల ఒక ప్రభుత్వ స్థావరంపై లావోస్ విప్లవ దళాలు తిరిగి శతఘ్ని ప్రయోగాలు ప్రారంభించినట్లు తెలుస్తున్నది.

ఇండియా-జపాన్ వాణిజ్య సంబంధాలు

సర్దార్ స్వర్ణసింగ్ ప్రసంగం

టోకియో, మే 17

ప్రజాస్వామ్యము అమలు జరుగుతున్న ప్రధాన దూరప్రాచ్య దేశాలు జపాన్, భారతదేశాలు.ఉభయదేశాల మధ్య వున్న వాణిజ్య సంబంధాలు అతి ప్రాచీనమైనవి. అభివృద్ధి చెందుతున్న ఆ సంబంధాలు ఇంకా పెరగాలన్న ఆశాభావాన్ని భారత ప్రభుత్వ ఉక్కు, గనులు, యింధనాలశాఖ మంత్రి సర్దార్ స్వర్ణసింగ్ యిక్కడ వ్యక్తము చేశారు

జపాన్ వాణిజ్య పరిశ్రమల మండలిలో ఆయన చేసిన ప్రసంగములో జపాన్ దేశపు ఉక్కు పరిశ్రమకు చెందిన భాగాదార్ల జాబితాలో గడచిన కొలది సంవత్సరాలుగా భారతదేశముకూడా చేరి పుందన్నారు. జపాన్, తన దేశపు ఉక్కు పరిశ్రమ అవసరాల నిమిత్తము భారతదేశపు ముడి యినుము ఇనుపతుక్కు మొదలైనవి కొనుగోలు చేస్తున్నదని అన్నారు. రానున్న పదేండ్లలో జపాన్ దేశపు ఉక్కు పరిశ్రమ చేసే ముడి ఉక్కు ఉత్పత్తి స్థాయి 50 మిలియన్ల టన్నులకు పెరిగే సూచనలున్నట్లు తాము విన్నామన్నారు.

ఈ భవిష్యత్తు దృష్ట్యా భారతదేశమునుంచి జపాన్‌కు జరిగే ఎగుమతులు ఇప్పటికన్నా పెరిగే అవకాశాలున్నట్లు తోస్తున్నదని, ప్రస్తుతము భారతదేశము 2 మిలియన్ల 5 వందల వేల టన్నులు యినుము యిక్కడికి ఎగుమతి చేస్తున్నదని అది 10 మిలియన్ టన్నులకు పెరగేటట్లు కనపడుచున్నదని ఆయన వివరించారు.

కాంగ్రెసు నుండి శ్రీ సక్సేనా రాజీనామా

లక్నో, మే 17

మాజీ కేంద్రమంత్రి పార్లమెంటు సభ్యుడునగు శ్రీ మోహనలాల్ సక్సేనా కాంగ్రెసునుండి రాజీనామా చేశారు.

యు.పి. కాంగ్రెసుకమిటీ సభ్యులకు ఒక లేఖవ్రాస్తూ శ్రీ సక్సేనా కాంగ్రెసుసంస్థ ప్రజాసేవకుపయుక్తమయ్యే శక్తిమంతమైన వ్యవస్థగా కాకుండా అధికార సాధన కోసం దానే్న పట్టుకొని ప్రాకులాడేవారి యంత్రంగామారిందని విమర్శించారు.

గద్వాల మున్సిపాల్టీ

ఎన్నికైన కౌన్సిలర్ల పార్టీ వివరాలు

(మా విలేఖరి)

గద్వాల, మే 17

గద్వాల మున్సిపాలిటీ చెయిర్మన్ యెన్నికల తేది మే 22 సమీపించే కొద్దీ గద్వాలలో వివిధ వర్గాలలో గుసగుసలూ సంప్రదింపులూ అనవరతమూజరుగుచున్నవి. గద్వాల మునిసిపాలిటీ యెన్నికలలో 17 సీట్లకుగాను సైకిల్ గుర్తుతో సత్యారెడ్డి (ఎం.ఎల్.ఏ.) పార్టీ స్వతంత్రంగా పోటీచేసి 15 సీట్లను గెలుచుకొన్నది. వీరి వర్గంలో ఒక హరిజన్ పోటీ లేకుండా గెలువగా పౌరకాంగ్రెస్ పేరుతో ఒంటెగుర్తు పెట్టుకొని శ్రీపాగావుల్లారెడ్డి వర్గం పోటీచేసి రెండే రెండుసీట్లు రాబట్టుకొన్నది. ఒకరికి డిపాజిటు కూడా దక్కలేదు. వాస్తవస్థితులిట్లుండగా యిటీవల పత్రికలలో ప్రదేశ్ కాంగ్రెస్ ప్రచురణ చూడగా 16 గురు కాంగ్రెసువారు ఒకస్వతంత్రుడు గద్వాలలో గెలిచినట్లు కనబడడం గద్వాల ప్రజలందరినీ చకితులను గావించింది.

ప్రస్తుతం మున్సిపాలిటీకి యెన్నికైన మొత్తంలో యెనిమిది మంది కాంగ్రెసువారు, తొమ్మిది మంది స్వతంత్రులు వున్నారు. ఈ కాంగ్రెసువారిలో అరుగురు శ్రీ సత్యారెడ్డి అనుకూలురు.

పార్టీ పీడరే సామాన్యంగా చెయిర్మన్ కావడం జరుగుతుంది. కనుక గద్వాల చెయిర్మన్ సమస్య కాశ్మీర్ సమస్యలా గైంది. సత్యారెడ్డి వర్గంలోని కాంగ్రెసు వారుకూడ చెయిర్మన్ పదవికి శ్రీ సత్యారెడ్డినే వరించినారని తెలుస్తున్నది.

దక్షిణ కొరియాలో ప్రశాంతస్థితి

మంత్రిత్వాల నిర్వహణకై 24 గురు సైనికాధికారుల నియామకం

సియోల్, మే 17

దక్షిణ కొరియాలో నిన్న అధికారాన్ని హస్తగతం చేసుకొన్న సైనిక విప్లవ పాలకవర్గంవారు కర్నల్ లెఫ్టినెంట్ కర్నల్ స్థాయిలోని 24 గురు సైనికాధికారులను వివిధ మంత్రిత్వాలను స్వాధీన పరుచుకోవాల్సిందిగా నియమించారు.

ఈవిప్లవంలో ప్రధానపాత్ర వహించిన మేజర్ జనరల్ జంగ్ హూపార్క్ "జనరల్ అడ్మినిస్ట్రేషన్" శాఖకు మంత్రిగాన్యవహరించాలనిఆదేశింపబడింది

పతనమైన దక్షిణకొరియాప్రధాని మంత్రులు రహస్య స్థావరాల నుండి బయల్పడి స్వచ్ఛందంగా రాజీనామా లివ్వకపోతే బలప్రయోగం జరపాల్సి వస్తుందని సైనికపాలకవర్గం నిన్ననొక హెచ్చరిక చేసిఉంది

దక్షిణ కొరియాకు మునుపు అధ్యక్షుడుగాఉన్న పోసిన్‌యాన్ ఇప్పుడు కూడా అధ్యక్షుడుగా ఉండగలడని సైనికపాలకవర్గం ప్రకటించింది. ప్రస్తుతం ఆతడు గృహనిర్బంధంలో ఉన్నాడు.

అమెరికామాత్రం దక్షిణకొరియా రిపబ్లిక్ చట్టబద్ధ ప్రభుత్వంగా పతనమయిన జాన్‌చాంగ్ ప్రభుత్వాన్నే గుర్తించగలదని ఒక అమెరికా రాయబార కార్యాలయాధికారి ప్రకటించాడు.

సియోల్‌లో విప్లవం జరిగి 24 గంటలు గడచిపోయింది. పరిస్థితి ప్రశాంతంగా ఉండడంతో నగరములో సైనిక గస్తీ ఉపసంహరింపబడింది. కొన్ని కీలక స్థానాలలోను, ప్రధాన భవనాలవద్దమాత్రం కాపలాఉంచారు.

ఈ సైనిక విప్లవం విద్యార్థుల్ని కూడా కలత పెట్టలేదు వారంతా తమ తరగతులకు మామూలుగా హాజరయ్యారు. ఘనుపు సింగ్మన్‌రీ ప్రభుత్వాన్ని కూలద్రోయడంలో ప్రధాన పాత్రనిర్వహించినదివిద్యార్థులఉద్యమమే

నిన్న సైనికపాలన ఏర్పడినవెంటనే మార్షల్ లా విధించబడింది; వార్తలపై సెన్సార్‌షిప్ కూడా విధించబడినది. నగరంలోకర్ఫ్యూఅమలుపరచబడింది. ఈవిప్లవంచాదాదాపురక్తపాతరహితంగా సాగింది. కేవలం ఆర్డరుమాత్రమేచెదిపోయారని తెలుస్తున్నది.

రాజకీయపక్షాలు నిషేధింపబడలేదుగాని వాటి కార్యక్రమాలు నస్పెండు చేయబడ్డాయి.

పాట్నాలోని చేనేత సహకార సంఘానికి చెందిన నేత పారిశ్రామికులు నూలు చుట్టచుట్టుతున్నదృశ్యం.

కార్మికమంత్రికి విద్యుచ్ఛక్తి సిబ్బంది యిబ్బందుల నివేదన

అన్ని విషయాలలో మంత్రి సానుభూతి: సెలవుల విషయం యథాతథం

హైద్రాబాద్, మే 17

విద్యుచ్ఛక్తిశాఖలో పనిచేయువారి విషయములో హన్మంతరావు కమిటి సిఫార్సులను కొన్నిటిని అమలు పరచలేదనియు, అందు పనిచేయువారికి కొన్ని ఇబ్బందులున్నవనియు మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి నేడు కార్మిక, అధికార ప్రతినిధులతో కలిసి చర్చలు జరిపినపుడు వారికి తెలియజేయడమైంది.

ఈ సమావేశములో విద్యుచ్ఛక్తి కార్మికుల పక్షాన సంఘాధ్యక్షులు శ్రీ వి. ఎస్ మహాదేవ్‌సింగ్, శ్రీ గోవిందాచారి (ప్రధాన కార్యదర్శి) ప్రభుత్వ పక్షాన ఆర్థిక కార్యదర్శి, పి.డబ్ల్యు. డి. కార్యదర్శి, కార్మిక కమీషనర్, డిప్యూటీ కార్మిక కార్యదర్శి పాల్గొన్నారు.

హన్మంతరావు కమిటి సిఫార్సులను పూర్తిగా అమలుపరచలేదని, దినకూలి సిబ్బంది, పర్యవేక్షక సిబ్బందిపూర్తిగా విస్మరించబడిందని, వారి విషయంలో యెట్టి నిర్ణయమూ చేయలేదని, ప్రభుత్వ శాఖల్లోవలెనే ప్రభుత్వ పరిశ్రమగారాల్లో సెలవులివ్వాలని కార్మిక నాయకులు అన్నారు.

దినకూలి సిబ్బందికి, పర్యవేక్షక సిబ్బందికి కూడ సిఫార్సులను ఆగస్టు 1968నుండి అమలు పరచుటకు మంత్రి హామీ యిచ్చారని నేడు శ్రీ మహాదేవ్‌సింగ్ విలేఖరులకు తెలిపారు. విద్యుచ్ఛక్తిశాఖలో ప్రస్తుతం500మంది దినకూలీలు. 800మంది పర్యవేక్షకులు పనిచేయుచున్నారు. ఈ శాఖలో పనిచేయువారి యిబ్బందులనుగూర్చి ఒక జాబితాను తయారు చేయుటకు కార్మిక కార్యదర్శిని మంత్రి కోరారట. కాని సెలవుల విషయంలో యే నిర్ణయమూ చేయబడలేదు.

పవర్ హౌస్‌లో బొగ్గును దింపుటకు, ఎత్తుటకు నియోగింపబడిన 68 గురు కార్మికులను తొలగించుటకు విద్యుచ్ఛక్తి ముఖ్య ఇంజనీర్ నోటీస్ లిచ్చిన విషయం మంత్రిదృష్టికి తేబడిందని శ్రీ సింగ్ చెప్పారు. ఉద్యోగుల యెడ మంత్రిసానుభూతిచూపి వారిని తొలగించకుండుటకై యత్నిస్తానని హామీ యిచ్చారట.

బస్సురేట్లు తగ్గింపుగాని, సిబ్బంది జీతాల హెచ్చింపుగాని అసంభవం

ఆర్.టి.సి. అధ్యక్షుడు శ్రీ పాయ్ వెల్లడి

హైద్రాబాద్, మే 17

ప్రస్తుతము ఉన్న ఆర్.టి.సి. బస్సు రేట్లను తగ్గించే అవకాశము లేదని యీవేళ ఆర్.టి.సి. అధ్యక్షుడు, ప్రభుత్వ ఉన్నత కార్యదర్శి అగు శ్రీ ఎం. పి పాయ్ తెలిపారు.

ఆర్.టి.సి. వారు రేట్లు తగ్గించాలని అనంతరామకృష్ణన్ కమిటి కోరలేదనీ ప్రజలకు ఇతోధిక సౌకర్యాలు కల్పించాలని కోరిందనీ ఆయన తెలిపారు.

ఒరిస్సా, బొంబాయి మున్న గు పొరుగు రాష్ట్రాల్లో ఉన్న రేట్లకన్న ఆంధ్రప్రదేశ్‌లోని బస్సు రేట్లు తక్కువ అని ఆయన అన్నారు.

ఆర్.టి.సి. సిబ్బంది జీతాల హెచ్చింపును విచారించే నిమిత్తము మూడు నెలల క్రితము ఒక కమిటీని కార్మికశాఖ నియమించింది. డ్రయివర్లు, కండక్టర్లు, మెకానిక్కులు మున్నగువారి వేతనాల విషయము కూడాపరిశీలింపబడింది.అయితే ఆర్.టి.సి. సిబ్బంది జీతాలు మద్రాసు, మైసూరు రాష్ట్రాల్లో కంటె ఎక్కువ ఉన్నట్లు తేల్చబడిందని కూడా శ్రీ పాయ్ మరో ప్రశ్నకు జవాబిస్తూ వివరించారు.

పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టులు ఆగవు

పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ సత్యనారాయణరాజు ప్రకటన: వివాదం పట్ల ముఖ్యమంత్రి తీవ్ర వైఖరి

హైదరాబాదు, మే 17

గుల్హాటీ కమిషన్ నివేదిక అందేవరకూ పోచంపాడు శ్రీశైలం ప్రాజెక్టులపై పనిని నిలిపివేసి ఆప్రాజెక్టుల్ని వాయిదా వేయడము ఎంతమాత్రము జరుగదని రాష్ట్ర పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు మొన్న ప్రకటించారు.

వాయల్పాడు బ్లాకు పంచాయతీ సమితి వారి మేళా, ఎగ్జిబిషన్‌లకు శ్రీ అల్లూరి అధ్యక్షత వహిస్తూ పోచంపాడు, శ్రీశైలం ప్రాజెక్టుల విషయమై రాష్ట్ర ప్రభుత్వ విధానం మారబోదని స్పష్టం చేశారు.

ఈఉత్సవసందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య ఎగ్జిబిషన్‌కు, ప్రజాశిక్ష మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి మేళాకు ప్రారంభోత్సవము జరిపారు.

ముఖ్యమంత్రి తీవ్ర వైఖరి

కృష్ణా గోదావరీ నదీజలాల వివాదము కారణముగా తాను రాజీనామా చేయవలసిన పరిస్థితులు వచ్చినా రావచ్చునని తాను ప్రధాని శ్రీ నెహ్రూకు స్పష్టం చేయడానికే ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య తలపోస్తున్నట్లు తెలుస్తున్నది.

జాతీయాభివృద్ధి మండలి సమావేశములో పాల్గొడానికై శ్రీ సంజీవయ్య యీ మాసాంతంలో బయలుదేరి ఢిల్లీ వెళ్తారు. ఆ సందర్భముగా శ్రీ సంజీవయ్య కేంద్ర జలవిద్యుత్తు కమిషన్, ప్లానింగ్ కమిషన్ సభ్యులతోను ప్రధాని శ్రీ నెహ్రూతోను యీ వివాదాన్ని గురించి చర్చించగలరనుకుంటున్నారు.

గుల్హాటీ కమిషన్ నియామకానికి ముందు రాష్ట్ర ప్రభుత్వముతో కేంద్రము సంప్రదించక పోవడంపట్ల శ్రీ సంజీవయ్య తీవ్ర వైఖరినవలంబించినట్లు కూడా తెలుస్తున్నది.

శ్రీ తెన్నేటి ప్రకటన

విజయవాడ, మే 17

గుల్హాటీ కమిషన్‌ను ఆంధ్రీలెల్లరూ బాయికాట్ చేయాల్సిందిగా ఆంధ్రీప్రజాపార్టీ అధ్యక్షుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం నిన్న ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ విషయములో రాజకీయ విభేదాల కతీతంగా ఎల్లరూ ప్రవర్తించి ఐకకంఠ్యంగా 1951 ఒప్పందపు పునర్విచారణను నిలిపించి వేయాలని శ్రీ విశ్వనాథం కోరారు.

గుల్హాటి కమిషన్ నియామకం దురదృష్టకరమే కాక అనావశ్యకమని కూడా శ్రీ విశ్వనాథం అన్నారు. 1951 లో జరిగిన అంతర్ రాష్ట్ర ఒప్పందము కృష్ణా గోదావరీ నదీజలాల కేటాయింపును గురించి అన్ని విషయాలూ సమగ్రంగా ఆలోచించినమీదటనే అప్పటి బొంబాయి, హైదరాబాదు, మధ్యప్రదేశ్, అవిభక్త మద్రాసు, మైసూరు రాష్ట్రాల మధ్య కుదిరిన ఒప్పందము. ఆ ఒప్పందపు కేటాయింపును అనుసరించే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రస్తుత ప్రాజెక్టుల్ని ముందు చేపట్టదలచిన ప్రాజెక్టుల్ని నిర్ణయించుకుంది ఇప్పుడు ఆయా రాష్ట్రాలు ఆ ఒప్పందాన్ని మార్చాలనడం అక్రమం అని శ్రీ విశ్వనాథము పేర్కొన్నారు

కాంగ్రెసు వాదులు, ముఖ్యంగా మంత్రులు, శాసనసభ్యులు కాంగ్రెస్ నుండి బయటికి వచ్చి 1951 ఒప్పందపు పునర్విచారణను నిరోధించాలని కూడా తాను సూచిస్తున్నానని శ్రీ విశ్వనాథం అన్నారు.

కామినాలో కాంగో పార్లమెంటు సమావేశం

62 మైళ్ళ సురక్షిత తటస్థ ప్రాంతం ఏర్పాటు చేయాలని గిజెంగా సూచన

లియోపాల్డువిల్, మే 17

కాంగో పార్లమెంటు సమావేశం కటాంగాలోని ఒక సమితి స్థావరంలో జరగాలని నిన్న లుముంబా అనుకూల ప్రభుత్వ ప్రధాని ఆంటోనీ గిజెంగా ప్రకటన చేశాడు

ఒక రేడియో బ్రాడ్‌కాస్టు ప్రసంగము కావిస్తూ గిజెంగా తాను కాంగో పార్లమెంటును కామినాలో సమావేశపరచాలని నిశ్చయించినట్లు తెలిపాడు.

కాంగో పార్లమెంటును పునరుద్ధరించడానికి కాంగో అధ్యక్షుడు జోసెఫ్ కాసవుబూ కావించిన నిర్ణయ ప్రకటన అనంతరము గిజెంగా నిన్న యీ ప్రకటన చేశాడు.

కాంగో పార్లమెంటు ఉభయ సభల అధ్యక్షులకూ ఐక్యరాజ్యసమితి ఉన్నత కార్యదర్శి డాగ్ హామర్ షెల్డుకు పార్లమెంటును సమావేశపరచాల్సిందిగా గిజెంగా లేఖలు పంపాడు. ఈలేఖల ప్రతుల్ని గిజెంగా 19 రాజ్యాలకు కూడా అందజేశాడు.

కామినాలో కాంగో పార్లమెంటు సమావేశము జరగాలనీ ఆ పార్లమెంటు భవనము చుట్టూ 62 మైళ్ళ దూరము వరకూ తటస్థ ప్రాంతము ఏర్పాటు కావాలనీ ఈ భవనాన్ని ఘానా, సూడాన్, గినియా, టోగో, ఇండియా

4 వ సంయుక్త వారం!

ఎస్. ముఖర్జీవ ... సమర్పించు

హం హిందుస్తానీ

(ఈస్ట్‌మన్ కలర్)

తా: సునిల్ దత్, ఆషాపారేఖ్, హెలెన్, జాయ్‌ముఖర్జీ,

దీపక్ అజంతా

హైద్రాబాద్. నికింద్రాబాద్

ఆటలు: 3-0, 6-15, 9-30. ఆటలు: 6-15, 9 30.

చిత్రకళాపిక్చర్స్ రిలీజ్.

(Trupix)

నేడు సా॥ 2-30 గం॥

ప్రత్యేక మ్యాటినీ

పెంకి పెళ్లాం

(తెలుగు)

తా॥ ఎన్. టి. రామారావు, రేలంగి, రాజసులోచన.

కమల్ టాకీస్

చాదర్‌ఘాట్.

(Nima)

4 వ సంయుక్త వారము!

డి. బి. ఎన్. వారి:

పెండ్లి పిలుపు

తా॥ ఎన్.టి. రామారావు, దేవిక, గిరిజ, రేలంగి, సి. ఎస్. ఆర్.

అశోక్ చిత్రా లక్ష్మి

హైద్రాబాద్. సికింద్రాబాద్. వరంగల్.

నేడు 2 ఆటలు: 6-0 మరియు 9-30

ముందుగా మీ సీట్లు బుక్ చేసుకోండి! —పూర్ణా రిలీజ్

నేటి రాత్రి నేటి రాత్రి

మహత్తర పౌరాణిక చిత్రం

శ్రీకాంత్ ప్రొడక్షన్స్

సతీసులోచన

(ఆంధ్రజిత్)

అంజలీదేవి, ఎన్. టి. రామారావు, రంగారావు, రమణారెడ్డి, చలం.

సాగర్ అలంకార్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30. 2 ఆటలు: 6-15, 9-30. మరియు రామా- వరంగల్.

(Trupix) —విజయ విడుదల.

విజయవంతమైన 9 వ వారం

జెమినీ వారి

ఘుంఘుట్

(హిందీ)

తా: వీనారాయ్, ఆషాపరేఖ్, భారత్ భూషణ్, ప్రదీప్ కుమార్, ఆగ, కన్హయ్యలాల్, మినో ముంతాజ్.

బసంత్ - హైద్రాబాద్

(కాచిగూడ బస్‌స్టాండ్ వద్ద)

నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

(Bahar)

14 వ సంయుక్త వారము!

ప్రసాద్ ఆర్టు పిక్చర్సు వారి

భార్యాభర్తలు

కమల్ రాజేశ్వర్

హైద్రాబాద్ నికింద్రాబాద్

మరియు శ్రీనివాస్ వరంగల్.

నేడు 2 ఆటలు: 6-00, 9-30. —నవయుగ.

"ఆదరంతో ఇచ్చే ఒక్క పువ్వుచాలు"

ప్రధాని శ్రీ నెహ్రూ సలహా

పూనా, మే 17

ప్రధాని శ్రీ నెహ్రూ గత 24 యేండ్లుగా యిస్తున్న సలహాను తిరిగి పునశ్చరణ చేశారు. ప్రజలు ఏర్పాటు చేసే ఉత్సవాలలో అతిథులుగా పాల్గొనవచ్చే ప్రముఖులకు పూలమాలలు పుష్పగుచ్ఛాలు అందచేయుటకు వృథాగా సొమ్ము ఖర్చుచేయటం జరుగుతున్నదని ఆయన చెబుతూ అలా సత్కరించేకన్నా ఒక పువ్వు వారికి బహూకరిస్తే సొమ్ము, కాలము వ్యర్థంకాకుండా మిగులుతాయన్నారాయన.

నిన్న ఉదయం ప్రధాని లోహగాన్ విమానాశ్రయం నుంచి ఢిల్లీకి ప్రయాణమై వెళ్ళే సమయంలో తనకు ఒక పువ్వుయిస్తే చాలునని మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై. బి చవన్‌తో అన్నారు.

ముఖ్యంగా బహిరంగ సభలు, ఉత్సవాలు జరిగే సమయాలలో దండలు వేయడానికి 5 నిమిషాలు పడుతుందని ఆయన పేర్కొన్నారు.

పూనాకు 1937 లో మీరు వచ్చినపుడు ఒక పువ్వు యివ్వవలసిందని చెప్పి యిలాగే అన్నారని పార్లమెంటు సభ్యుడు శ్రీ టి.ఆర్. దేవ్ గిరికర్ ప్రధానికి గుర్తుచేశారు.

విమానాశ్రయంలో తనకు వేసిన పూలదండలను అందచేసిన పూలగుచ్ఛాలను అక్కడచేరిన బాలలకు బహూకరించి తాను ఒక గులాబీని కోటు బొత్తాముకు తగిలించుకొన్నారు.

ఆకాశవాణి

హైద్రాబాదు-ఎ

శుక్రవారం, మే 19

405.4 మీ (740 కిలోసై)

ఉ. 6-30 సుప్రభాత్, కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని: భద్రాద్రి సంప్రదాయసంకీర్తనలు, 7-00 తె-వా, 7-15 బురిడి లక్ష్మీనాయుడు, 7-40 గాంధీ కథ (విజయవాడనుండి రిలే), 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 హిందూస్థానీ సంగీత శిక్షణ, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికులకార్యక్రమం, (విజయవాడనుండి రిలే), 1-00 స్త్రీ సంసార్ (హిందీ), 1-30 రంగారావు కాదంబరి: ఖయాల్ పండరీనాథ్: తబ్లా, 1-50 తె-వా, 2-00 రంగారావు కాదంబరి: ఖయాల్ పండరీనాథ్: తబ్లా, 2-10 ఉ-వా, 2-20 హైద్రాబాద్ బి వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 సారస్వత కార్యక్రమం (ఉర్దూ), 7-00 తె-వా, 7-15 గాంధీ కథ (ఉర్దూ), 7-30 కర్ణాటక సంగీత కచేరీ (మదరాసు నుండి రిలే), 9 00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 కొత్తదారి నాటిక రచన: ఉపశ్రీ, 9-45 సుగమసంగీత్, 10-00 రంగారావు కాదంబరి: ఖయాల్ పండరీనాథ్: తబ్లా, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హైద్రాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

40.02 మీ (7140 కిలోసై)

మ॥ 12-30 హైద్రాబాద్ ఎ వలె, 1.00 రుక్మిణి సౌందర రాజన్, 1-30 హైద్రాబాదు ఎ వలె, 2.00 బురిడి లక్ష్మీనాయుడు, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైద్రాబాద్ ఎ వలె, 9-15 భక్తిమకరంద్, 9-30 హైద్రాబాద్ ఎ వలె, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, ప్రసార విశేషాలు, 6-40 భక్తిరంజని (హైదరాబాదునుండి రిలే), 7-00 తె-వా, 7-15 హైదరాబాదు వలె, 7-40 గాంధీ కథ - గాంధీజీ జీవిత గాథలు భజన్, 8-00 ఆం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 కె. అక్కాజీరావు: వీణ, 1-30 డి. కె. పట్టమ్మాళ్, పి. లీల, 1-50 తె-వా, 2-00 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సంగీత కచేరీ (మద్రాసు నుండి రిలే), 9-00 ఆం-వా, 9-15 త్యాగరాజ కృతి సమామ్నాయం టి. కె. రంగాచారి, 9-30 కొత్తదారి నాటిక (హైద్రాబాదునుండి రిలే), 9-45 కె. అక్కాజీరావు: వీణ, 10-30 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి

మహబూబ్‌నగర్ జిల్లాలో దేవరకదిర బ్లాక్‌కు ప్రథమ స్థానం

మహబూబ్‌నగర్, మే 17

బ్లాకులను తర్వాతి దశకు అప్‌గ్రేడ్ చేయుటకును, ప్రతి సంవత్సరము నిధులను యిచ్చుటకు వీలుగా బ్లాకులు నిర్వహించు పనులను పరిశీలించి వాటి స్థానాలను నిర్ణయించుటకు జిల్లా వ్యవసాయాధికారి, గణాంకాధికారి, సహకార సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ (ఉత్తర, దక్షిణ) లు కోఆప్టెడ్ అనధికార సభ్యులుగా గల ఒకజిల్లా ఎపెక్స్ సొసైటీ సంఘాన్ని మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్తు స్థాయీసంఘం ఏర్పాటు చేసింది. ఈ సంఘం ఆయా బ్లాకులను పరిశీలించిన తర్వాత దేవరకదిర పంచాయత్ బ్లాక్‌కు ప్రథమస్థానం, కొల్లాపూర్‌కు ద్వితీయ స్థానం, ఆత్మకూరుకు తృతీయ స్థానాలనిస్తూ నిర్ణయం వెల్లడించింది. షాద్‌నగర్ బ్లాక్ రెండవస్థేజి బ్లాకు మాత్రమే అయినందున దానికెట్టి స్థానమూ యివ్వబడలేదు.

ఆమనగల్, అచ్చంపేట, మానవపాడ్, బిజినపల్లి, కల్వకుర్తి, జడ్చర్ల, గద్వాల, కొండుర్గు, ధన్వాడ వరసగా 4వ, 5వ, 6వ, 7వ, 8వ, 9వ, 10వ, 11వ, 12వ స్థానాలు పొందాయి.

మహబూబ్ నగర్ కేంద్రగ్రంథాలయంలో టాగూర్ శత జయంతి.

మహబూబ్‌నగర్ మే 17

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్ర గ్రంథాలయం, జిల్లా సమాచార కేంద్రం ఆధ్వర్యమున 1961 మే 11న శ్రీ పి. హన్మంతరావు ఎం. పి అధ్యక్షతన రవీంద్రుని శత జయంతి ఉత్సవం జరుపబడింది.

ఈసందర్భమున జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ భానుమూర్తి ఉపన్యసిస్తూ టాగూరు ఋషుల వంశంలో జన్మించాడని, ఆయనకు ప్రకృతియే పాఠశాలయని, చిన్నతనంలోనే ప్రకృతి నుండి యెన్నో పాఠాలు నేర్చుకొని ఉత్తమ సంగీత కృతులను కూర్చాడని అన్నారు.

శ్రీ పి. నరసింగరావు అడ్వొకేట్ శత జయంతి ఉత్సవాల నిర్వహణ ప్రాముఖ్యమును వివరించారు. శ్రీ బాల్ ముకుంద్ రావు గీతాంజలి పద్య పఠనం చేశారు. శ్రీ అనంత కుమార్ టాగూర్ జీవితాన్నిగురించి హిందీలో మాట్లాడారు.

ఉత్సవాన్ని పురస్కరించుకొని రచించిన పద్యాలను శ్రీ టి. యస్. శాస్త్రి చదువుచుండగా సభికులు తన్మయులయ్యారు. ప్రస్తుతమున్న విద్యా విధానం అసమగ్రమైందని టాగూర్ ప్రవేశపెట్టిన విద్యా విధానాన్ని అనుసరించాలని శ్రీ శాస్త్రి ఉపన్యసిస్తూ చెప్పారు.

శ్రీ పి. హనుమంతరావు అధ్యక్షోపన్యాసమిస్తూ గొప్పవారు ఎందరో భారతదేశంలో జన్మించినారని, అట్టి వారు జన్మించుట భారతదేశ అదృష్టమని అన్నారు.

లైబ్రేరియన్ శ్రీ హాష్మీ ధన్యవాదాలతో కార్యక్రమం ముగిసింది.

మెసర్స్ జోస్సప్ అండ్ కంపెని

మరో రెండు సంవత్సరాల వరకు కేంద్ర యాజమాన్యం

న్యూఢిల్లీ, మే 17

కలకత్తాలోని ఒక ముఖ్యకంపెని మెసర్స్ జోస్సప్ అండ్ కంపెని మరో రెండు సంవత్సరాల వరకు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోను, నిర్వహణలోను యుంటుందని తెలిసింది.

ముంద్రా వ్యవహార సందర్భమున ఉత్పత్తి తగ్గే భయముందని. కార్మికులు నిరుద్యోగులయ్యే సూచనలున్నవని పరిశ్రమలఅభివృద్ధి మరియు నిర్వహణచట్టంక్రింద కేంద్రం ఈ కంపెనిని మూడు సంవత్సరాలకయి స్వాధీనపరచుకొని యుండెను. ఈ మూడు సంవత్సరాల గడువు ముగియుటతోడి మరో రెండు సంవత్సరాలవరకు కేంద్ర యాజమాన్యం పొడిగించబడింది.

భారతీయ దళితజాతుల సంస్థ

తెలంగాణా శాఖ కార్యవర్గ సమావేశం

హైద్రాబాదు, మే 17

భారతీయ దళిత జాతుల సంస్థకు చెందిన తెలంగాణా ప్రాంతీయ శాఖ కార్యవర్గం గతరాత్రి శ్రీ జె. హెచ్. కృష్ణమూర్తి అధ్యక్షతన సమావేశమయి, రానున్న జనరల్ ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులుగా పోటీ చేయ గోరువారి జాబితాను ఖరారు చేయుటకు అయిదుగురు సభ్యులుగల ఒక ఉపసంఘాన్ని నియమించింది. ఈ ఉపసంఘం రూపొందించిన అభ్యర్థుల జాబితాను పరిశీలనార్థం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీకి అందచేయటం జరుగుతుంది.

ఈ ఉపసంఘంలో శ్రీ యుతులు జి. దానయ్య, జి. వెంకటస్వామి ఎం. ఎల్. ఏ, ఎ. ఆర్. వీరాస్వామి శ్రీమతిసుమిత్రాదేవిఎం.ఎల్.ఏ శ్రీజి. అర్జున్ కుమార్ (కన్వీనర్) లుసభ్యులు.

ఈ సభ్యులు తెలంగాణా జిల్లాలలో పర్యటించి అభ్యర్థులనుగురించి వివరాలను సేకరిస్తారు.

ఎన్నికలలో పోటీ చేయగోరు అభ్యర్థులు తమ దరఖాస్తులను దళిత జాతుల సంఘానికి పంపవలసిన గడువును మే 30 వ తేదీ వరకూ పొడిగించుటకు కార్యవర్గము నిర్ణయము తీసుకొన్నది.

ప్రధానికి పులిపిల్లల బహూకృతి

న్యూఢిల్లీ, మే 16

యు. పి. అటవీశాఖామంత్రి శ్రీ అల్గురాయ్ శాస్త్రి నేడిక్కడ ప్రధాని శ్రీ నెహ్రూకు నాలుగు నెలల వయస్సుగల రెండు పులిపిల్లల్ని బహూకరించారు. ఈపులిపిల్లలు మీర్జాపూర్ అడవుల్లో దొరికాయి. వీటిని తల్లివద్ద ఉండగానే శ్రీ దేవరాజ్ యాదవ్ అనునాతడు పట్టుకున్నాడు అతడు చూపిన ధైర్యానికి ప్రధాని శ్రీ నెహ్రూ రు. 100 బహూకరించారు.

కొన్నాళ్ళు యీ పులిపిల్లలు ప్రధాని ఇంటనే పెంచబడుతాయి.

కోయంబత్తూర్ లోని ఒక సహకార ముద్రణాలయం దృశ్యం.

మహబూబునగర్ జిల్లా పరిషత్తు సమావేశం

రెండురోజులపాటు సాగిన చర్చా వివరాలు: రైతులకు సబ్సిడిగా రు. 3,650 మంజూరు

మహబూబ్‌నగర్, మే 17

1961 మే 5 నుండి రెండు రోజులపాటు జరిగిన మహబూబ్ నగర్ జిల్లా పరిషత్తు సమావేశములో యింతకుముందెప్పుడూ పాల్గొనంత అధిక సంఖ్యలో సభ్యులు పాల్గొన్నారు. సమావేశమునకు పరిషత్ అధ్యక్షులు శ్రీ కె. రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు.

కార్యక్రమాన్ని మొదలుపెట్టుటకు పూర్వం సభ్యులంతా రెండునిమిషాల పాటు మౌనం వహించి పండిత్ పంత్ మృతికి సంతాపం వెలిబుచ్చారు.

సమావేశమునకు విచ్చేసిన వివిధ శాఖల జిల్లా అధికారులు అధ్యక్షుని కోరికపై ద్వితీయ ప్రణాళికలో చేపట్టబడి నిర్వహించిన వివిధాభివృద్ధి పనుల వివరాలను వెల్లడించారు ఆయాశాఖలకు కేటాయించబడిన మొత్తాలుఎంత వరకు ఖర్చయినవో యెంతడబ్బు లాప్స్ అయిందో కూడ వారుచెప్పారు.

సాల్వెన్సీ సనదులను పొందుటకు అవలంబించబడుచున్న కొన్ని పద్ధతుల వల్ల రైతులకు సమయానుకూలముగా సహాయం లభించుట లేదని అచ్చంపేట సమితి అధ్యక్షుడు బి. దామోదర్ రెడ్డి ఆరోపించ శ్రీరామచంద్రారెడ్డి కల్పించుకొని అట్టి యిబ్బందులు మెల్లగా తొలగించబడుచున్నవని, రెవిన్యూశాఖయిపుడు సమితులతోను పరిషత్తులతోను సహకరించుచున్నదని చెప్పారు.

శ్రీ కె. జనార్దన్ రెడ్డి ఎమ్ ఎల్. ఏ. మాట్లాడుచు సాంఘిక సంక్షేమ శాఖ నిధులనుండి రు. 2 లక్షలులాప్స్ అయినవని, మహబూబునగర్ వంటి వెనుకబడ్డ జిల్లాలో అట్టిది జరుగకూడదని అన్నారు. బిజినపల్లి సమితి అధ్యక్షుడు శ్రీ వి. ఎస్. గౌడ్, పరిషత్తు ఉపాధ్యక్షులు శ్రీ కె. కె రెడ్డి ఈ విషయంలో శ్రీ జనార్దన్ రెడ్డిని సమర్థించారు. నిధులు ఎలా లాప్స్ అయ్యాయో వివరిస్తూ అదనపు నిధుల కేటాయింపునకయిప్రభుత్వమభ్యర్థించబడిందని శ్రీ రామచంద్రారెడ్డి చెప్పారు.

పరిషత్తు కార్యదర్శి శ్రీ రాజగోపాలరావుమాట్లాడుచు అబ్‌స్ట్రాక్టు బిల్లుపై ప్రభుత్వాధికారిడబ్బు డ్రాచేసేదేనికి వినియోగించకుండా పెట్టుకొనుటకువీలులేదని, అదిసహించరానిదని, యీ విషయాన్ని గమనించి అధ్యక్షులు ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని కోరారు.

తన నియోజకవర్గ ప్రజలు మానవపాడు బ్లాకులో ప్రాథమిక వైద్య కేంద్రానికయి విరాళాలిచ్చినా ఇంత వరకెట్టిచర్య తీసుకోబడలేదని శ్రీమతి జయలక్ష్మిదేవమ్మ ఎం. ఎల్. ఏ. ఆరోపించగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం త్వరలో యేర్పాటవుతుందని అధ్యక్షులు తెలిపారు. ప్రణాళికా కాలములో వైద్యశాఖలో రు. 8 11.000 ఖర్చుచేయ బడవలసి యుండగా యోగ్యులయిన వారు లభించకరు. 6,06 000 మాత్రమే ఖర్చుచేయబడినవని జిల్లా వైద్యాధికారి డా॥ రామనాథ్ చెప్పారు.

నిధులను మంజూరు చేయుటలో అనవసర జాప్యముందని శ్రీ కె మురళీధర రెడ్డి ఎమ్.ఎల్.ఏ. శ్రీమతి కె. శాంతాబాయి ఎమ్. ఎల్. ఏ. అధ్యక్షుల దృష్టికితేగా మంజూరుచేయు విధానాన్ని ఆయన స్పష్టీకరించారు.

సాంఘిక సంక్షేమ నిధులను వినియోగించుకోనందుకు శ్రీ డి. కె. సత్యారెడ్డి ఎం. ఎల్. ఏ. పరిషత్తును తీవ్రంగా విమర్శించారు. మధ్య కలెక్టర్ కల్పించుకొని ఈ నిధులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యివ్వవలసినవి. వాటిని తిరిగి కేటాయించుటకు పార్లమెంటు తిరిగి అంగీకరించాలి. రాష్ట్ర విషయంలో కూడ అంతేనని చెప్పారు.

రెండవ స్థాయీ సంఘమునకు అచ్చంపేట మాజీ ప్రతినిధి శ్రీ ఎమ్. గోపాల్ రెడ్డి స్థానే ధన్వాడ సమితి అధ్యక్షులు శ్రీ సి నర్సిరెడ్డి ఎన్నుకోబడినారు.

శ్రీ పి. నారాయణరావు మరణం వల్ల ఏర్పడిన అయిదవ స్థాయీ సంఘాలీ శ్రీ బి. దామోదర రెడ్డితో పూరింపబడింది.

ఎరువుల పంపిణీ విషయమై యీ సమావేశము శ్రీప్రవాదోపవాదాలు జరిగాయి. ఎరువుల కోటాలు బ్లాకువారీగా కేటాయించబడునని వాటిని బ్లాకుల్లో పంపకం చేయుటను సమితులు పర్యవేక్షించాలని శ్రీ రామచంద్రారెడ్డి చెప్పారు.

శ్రీ రాఘవరావు ఎమ్. ఎల్. సి. పంచాయత్‌రాజ్‌లో ఉపాధ్యాయుల పాత్రను ప్రస్తావించి సమితులను, పరిషత్తును వారు సంతోషముతో ఆహ్వానించారన్నారు. వారి పరిస్థితిని మెరుగు చేయాలని, వారికేదైనా కష్టముంటే దాన్ని తొలగించుటకు సమితి, పరిషత్తు యత్నించాలని చేతవాలు ప్రతి మాసము 1 వ తేదీకే యివ్వాలని కోరారు. ఉపాధ్యాయుల ఎడ అన్ని విధాలా అన్ని వేళలా పరిషత్తు సానుభూతి చూపగలదని శ్రీ రాజగోపాల్ హామీ యిచ్చారు.

జిల్లాకు కేటాయించబడిన వార్షిక సబ్సిడీ నుండి అర్హతగల రైతు ఒక్కంటికి 50 చొప్పున రు 3,650 మంజూరు చేయబడినవి.

చిన్న తరహా నీటి వనరుల నిర్వహణ సిబ్బంది సమితి ఆధ్వర్యమున పని చేయాలని శ్రీ బి. దామోదర రెడ్డి కోరారు. కాని ఓవరు సీయర్లు తగినంత మంది ప్రస్తుతము లేనందున వారిని ప్రతి సమితికి కేటాయించలేదని అధ్యక్షులు తెలిపారు.

రెండు రోజులలో దాదాపు 9 గంటల పాటు చర్చలు సాగినవి.

నౌకర్లు శీలాన్ని శంకించ ఒక స్త్రీ ఆత్మహత్య

ఆమెతో బాలేనవిషంపుచ్చుకున్న భర్తకు ప్రమాద పరిస్థితి

హైద్రాబాద్, మే 17

సత్యనారాయణ అను పద్మశాలి, అతని భార్య నరసమ్మ వారి ఉద్యోగులు గుసగుసలు పోవుచున్నందున విషం పుచ్చుకున్న ఉదంతం ఒకటి నిన్న తెలిసింది. నరసమ్మ చనిపోయింది. సత్యనారాయణ ప్రమాద పరిస్థితిలో వైద్యశాలలో చేర్చబడినాడు

సత్యనారాయణ చేనేత పనులను నలుగురు నౌకర్ల సహాయంతో నడిపేవాడని, కొన్ని రోజులక్రితం నరసమ్మ నౌకర్లు పనిచేయుచోటికి వెళ్ళగా వారు నవ్వారని. అందుకు కారణం వారు ఆమెశీలాన్ని శంకించుచేనని ఆమె తర్వాత తెలుసుకున్నదని, నిందను వాపుకొనుటకు భార్యాభర్తలు ఆత్మహత్యచేసుకోనిశ్చయించుకొని ఒకకప్పులో సోడియంసైనైడ్ మిశ్రణమును తయారూచేసి యిద్దరు పుచ్చుకున్నారని యింతవరకు జరిపిన పరిశోధనలవల్ల తెలిసింది. ఈ విషాద సంఘటనను గూర్చి యింకా పరిశోధన జరుగుచున్నది.

రాక పోకలు

ఆహార, వ్యవసాయ, కార్మిక శాఖల మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి మే 19వ తేదీ ఉదయం 11-10 గం. లకు విమానంలో బయలుదేరి విశాఖపట్నం వెళ్ళుతారు. తరువాత ఇచ్ఛాపురం, కవిటి, సోంపేట, కాశీబుగ్గ, బాపిరెడ్డిపురం, పర్లాకిమిడి, పాతపట్నం, జి వ్వాడం, శ్రీకాకుళం, అరకు, మాచ్‌ఖండ్, భీమిలి, సరిపల్లి, నెల్లిమర్ల, గరివిడి, విజయనగరం, ఆమదాలవలస మొదలైన ప్రాంతాలలో పర్యటించి మే 27వ తేదీ ఉదయం 10 గంటలకు రాజధానికి చేరుకుంటారు.

ప్రణాళికాశాఖా మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి, మే 19వ తేదీ ఉదయం 10-15 గం. లకు విమానంలో బయలుదేరి బెంగుళూరు వెళ్ళుతారు. తరువాత హార్లీ కొండలు, మైసూర్, ఉదకమండలం వెళ్ళి మే 26వ తేదీ సాయంత్రం 4-45 గంటలకు హైద్రాబాద్‌కు చేరుకుంటారు.

ఆర్థిక, న్యాయశాఖల మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి మే 18వ తేదీ ఉదయం 6-30 గంటలకు బయలుదేరి విజయవాడ వెళ్లుతారు. తరువాత నూజివీడు, ఫిరంగిపురం, చిరుమామిళ్ళ, గుడివాడ, తెనాలి, పొన్నూరులలో పర్యటిస్తారు.

4 రోజుల బ్రహ్మాండమైన వేలం

కీ॥ శే॥ నవాబ్ సాలార్‌జంగ్ బహదూర్‌చే సేకరించబడిన విలువైన వస్తువులు లేట్ నవాబ్ సిటీప్యాలెస్ దివాన్ దేవిడీలో 1961 మే 19, 20, 21, 22, శుక్ర, శని, ఆది, సోమవారములలో వేలం వేయబడును. సేకరించబడిన అమూల్యవస్తువుల వివరించుట సాధ్యముకాదు.

నేడు ఉ॥ 10-0 నుండి సా॥ 5-0 గం॥ వరకు తనిఖీ.

రేపటి నుండి వేలం

జె. మూసా & సన్స్ ఆక్షనీర్స్

దివాన్ దేవిడి, హైద్రాబాద్, ఫోన్: 5111.

మావద్ద దొరకు గ్రంథములు

విఖ్యాత కవీశ్వరుడు, రాజకీయవేత్త, భక్తాగ్రేసరుడు

శ్రీమాన్ ఆత్మకూరి గోవిందాచార్య విరచిత

"గోవింద రామాయణము" నిర్వచనకావ్యము

ఎల్లరు చదివి ఆనందింపగల మృదు మధుర శైలి, భక్తిరసము

(1) గోవిందరామాయణము సీతాకళ్యాణము (బాలకాండ) (డెమ్మిసైజు 187 పేజీలు) } రూ. 3 మాత్రమే

(2) గోవిందరామాయణము సీతావియోగము (ఉత్తరకాండ) (డెమ్మిసైజు 129 పేజీలు) } రూ. 3 మాత్రమే

భవానీ భట్టాచార్య విరచిత

(3) సోమెనీ హాంగర్సు - నవల (తెలుగు అనువాదము) డెమ్మిసైజు 311 పేజీలు (పోస్టేజి వేరే) } రూ. 2-00

చైతన్యవంతమైన మహాయుగంలో తెలుగువారి సాంఘిక జీవితానికి ప్రతిబింబం

(4) పోరంకి దక్షిణామూర్తి: (నవల) నివేదన } రూ. 2-00

మేనేజరు,

గోలకొండ పత్రిక

బషీర్‌బాగ్‌రోడ్, హైద్రాబాద్.

నగర వార్తలు

గాయాలతో ఒకవ్యక్తిని వైద్యాలయంలో చేర్చి మాయమయిన స్త్రీ

బీదర్ జిల్లా గ్రామానికి చెందిన సిద్దప్ప అనునొకవ్యక్తిని శివ్రి గాయాలతో ఒకస్త్రీ తెచ్చి ఉస్మానియా వైద్యశాలలో ప్రవేశపెట్టింది. సిద్దప్పకు ఒకకారు ప్రమాదంలో యీ గాయాలు తగిలినట్లు ఆమె చెప్పింది. తీరా పోలీస్ వచ్చేవరికి మాయమైంది. ఆమె ఆచూకీ ఎవరికీ తెలియదు.

అస్బెస్టాస్ ప్రొడక్ట్సు కార్మిక సంఘాధ్యక్షులుగా శ్రీ లింగారెడ్డి ఎన్నిక

హైద్రాబాదు అస్బెస్టాస్ సిమెంటు ప్రొడక్ట్సు కార్మిక సంఘాధ్యక్షులుగ శ్రీ లింగారెడ్డి ఎన్నికయినారు. మే 18న కార్మికసంఘ వార్షిక సమావేశముజరిగినప్పుడు రహస్యబ్యాలెట్ పద్ధతితో నిర్వహింపబడిన యీ ఎన్నికను రిటర్నింగు ఆఫీసర్ శ్రీ వి. వి. గురుమూర్తి ఎమ్. ఎల్. ఏ, శ్రీ ఎస్. వెంకటేశం పర్యవేక్షించారు.

నాగరిక్ సంఘ నూతన కార్యవర్గం

సికింద్రాబాదుకు చెందిన ప్రకాశం నగర్ (గరీబ్‌నగర్)లోని నాగరిక్ సంఘ సర్వసభ్య సమావేశం ఈనెల 14న శ్రీ కె. కె స్వామి రావు అధ్యక్షతన జరిగింది. సమావేశంలో కార్యవర్గానికి జరిగిన ఎన్నికలలో శ్రీ పి. గురులింగం అధ్యక్షులుగా ఎన్నికయినారు. ఉపాధ్యక్ష ప్రధాన, సంయుక్త నిర్వాహక కార్యదర్శులు, కోశాధికారి పదవులకు శ్రీయుతులు యం. కె. నారాయణమూర్తి, వి. కిష్టయ్య, జి మనోహర్, జి. చంద్రపాల్, ఎస్. వెంకటరత్నంలు ఎన్నికయినారు. కార్యవర్గ సభ్యులుగా, ఆర్. ఎం. ఎల్లయ్య, ఎస్. పండరి, డి. గౌరీశ్, ఎ. రాజలింగం, జి. రామకిష్టయ్య, కె. శ్రీరాములు, వి. బాల్‌చంద్ వర్మ, వి. వీరయ్య, ఏ. భద్రయ్యలు నియుక్తులయినారు.

సంగారెడ్డిలో రవీంద్ర జయంతి

సంగారెడ్డి, మే 17

రవీంద్రుని శత జన్మదినోత్సవము ఆంధ్ర సారస్వత పరిషత్ శాఖ సంగారెడ్డివారు 9 వ తేదీన సాయంత్రము 7 గంటలకు సంగారెడ్డి ఉన్నత పాఠశాల భవనమున శ్రీ కె. కృష్ణమాచారి ఎం. ఎల్. ఎ గారి అధ్యక్షతమున రవీంద్రుని శతజయంత్యుత్సవం నిర్వహించింది. పరిషత్ శాఖాధ్యక్షులు శ్రీ ఎం. దేవిప్రసాద్, కార్యదర్శి శ్రీ ఆగమయ్య, మాణిక్యప్రభు, సాంస్కృతిక కళామండలి పక్షమున, శ్రీయుతులు సుబ్రహ్మణ్యము, అప్పన్న, వీరమల్లాగౌడు ప్రభాకర్ గుప్త శాహీను ఖురేషి కుమారి ఎం. పుష్పలత యీ సందర్భమున ఉపన్యసించిరి.

న్యూయార్కు పత్తి

న్యూయార్కు, మే 17

ప్రారంభం	33-28
ముగింపు	33-34

కృష్ణాజిల్లా గ్రామ సేవకుల సభ

విజయవాడ, మే 17

గ్రామ సేవకులను భారత ప్రణాళికాభివృద్ధిలో కీలకమయిన పాత్రను నిర్వహించి ఇప్పుడు అతనిపై పదిశాఖలకుసంబంధించిన పదిశాఖాలాన్ని మోపారని వారి స్థాయిని పెంచడానికి ప్రభుత్వం సత్వరచర్యలు తీసుకోవాలని శ్రీ తెన్నేటివిశ్వనాథం 14వ తేదీసాయంత్రం ఇక్కడ జరిగినకృష్ణాజిల్లా గ్రామసేవకుల మహాసభకు అధ్యక్షత వహిస్తూ అన్నారు.

ఒకొక్క గ్రామ సేవకునికి 5 గ్రామాలుబదులు 8 గ్రామాలు కేటాయించాలని ఆయన అన్నారు.

కేంద్ర రాష్ట్రప్రభుత్వాల జాతీయ అప్పులు సేకరించడం, రైతులకు ఋణాలుఇవ్వడంలాంటి పనులనుఅప్పగించరాదనికూడా ఆయనచెప్పారు.

శ్రీయుతులు గుత్తా రాజారావు, మైలవరంరాజా శ్రీఎస్. ఆర్. జి.నరసింహారావు ప్రభృతులు ప్రసంగించారు

విజయవాడ వాణిజ్య విద్యాసంస్థల వార్షికసభ

విజయవాడ వాణిజ్య విద్యాసంస్థల ఆరవ వార్షికోత్సవం విజయవాడ వాణిజ్య పారిశ్రామిక మండలి అధ్యక్షులు శ్రీ బచ్చు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది.

సంఘం ఉపాధ్యక్షులు శ్రీ పోడూరి బ్రహ్మానందరావు, కోశాధికారి శ్రీ చెరువుతిరుపతి శాస్త్రిగార్లు అతిథులకు స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీ కోట పాండురంగరావు నివేదిక సమర్పించారు.

ఉరుదూ రేంజిపాఠశాలల డిప్యూటి ఇనస్పెక్టరు మహ్మద్ ఉమర్ షెరిఫ్ సభను ప్రారంభిస్తూ వాణిజ్య విద్యాసంస్థలు, పైపిస్టులను, నకిలీ లేఖకులనూ తయారు చేయడంలో చేస్తున్న కృషిని ప్రశంసించారు.

శ్రీ జి. వి. రాఘవాచారి, శ్రీ ఎన్ గోపాలరావు ప్రభృతులు ప్రసంగించారు. —— (మా.వి.)

జమ్మికుంటలో క్షామదానము

జమ్మికుంట, మే 17

జమ్మికుంటలో స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ యువజన కాంగ్రెస్ కార్యదర్శిఅగు శ్రీఎం.కృష్ణంరాజు ఆధ్వర్యమున సుమారు 50 మంది యువజన కాంగ్రెసు కార్యకర్తలు గ్రామపు 8వబ్లాకులో 4ఫర్లాంగుల రోడ్డునిర్మాణమునకై శ్రమదానం కావించిరి. రోడ్డు ప్రారంభోత్సవము శ్రీ పి. భగవాన్ రెడ్డి (మున్సిపల్ కౌన్సిలర్) కావించిరి. రోడ్డు నిర్మాణానంతరము యువజన కాంగ్రెసు కార్యకర్తల సమావేశములో శ్రీ కృష్ణంరాజు ప్రసంగిస్తూ ప్రతి విషయములోను యిదేమాదిరిగా కాంగ్రెసు కార్యకర్తలు ఆదర్శంగా కృషిచేయాలని రామన్న జనరల్ ఎన్నికల దృష్ట్యా కార్యకర్తలు చురుకుగా పని చేసి కాంగ్రెసు అభ్యర్థి విజయానికి తోడ్పడాలని ఉద్బోధించినారు. ——

వెండి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులుగారి చంద్రయ్య సిద్దంబర్ బజారు ఫోన్ నెం. 4890.

హైదరాబాదు, మే 17

బంగారము	138-50
ఆర్నోక్ చీరులు	139-00
సవరన్	93-00
వెండి 100 తు.	232-00
చిల్లర	2-37

రేపు 3-30 నుండి గొప్ప విడుదల

జీవితధ్యేయమును రమ్యముగా చిత్రించిన ఉత్తమగాథా చిత్రం కుటుంబముల వారు తప్పకచూచి ఆనందించవలసినగాథ.

కె. ఆర్. ఫిల్మ్స్ వారి

సపన్ సుహానె



తా: గీతాబాలి, బాల్‌రాజ్‌సహాని, కామినీకదమ్, కె. ఎన్. సింగ్, రామ్‌మోహన్, హెలెన్, భగవాన్.

దర్శకత్వం:- కిదార్ కపూర్. సంగీతం:- ఎస్. చౌదరి.

ప్రభాత్ హైద్రాబాద్ (Trupix)

మినర్వా సికింద్రాబాద్

—ద్వారకా పిక్చర్స్ రిలీజ్.

Edited Printed and publtished by N-NarothamReddy M-A- for the Golkonda Publicaions Ltd at the Golkonda printing press Hyderabad A- p-

పైపు రైటింగ్ పరీక్షలకు తెలంగాణా నిబంధనలు

మార్చకుండా వర్తింపజేయడమే అవసరమని అభ్యర్థన

హైదరాబాదు, మే 17

ఆంధ్రప్రదేశ్ టెక్నికల్ (కమర్షియల్) ఇన్‌స్టిట్యూట్స్ అసోసియేషన్ సభ్యులు యీ నెల 15 న ఇక్కడ సమావేశమై తెలంగాణా ప్రాంతంలో పైప్ రైటింగ్ పరీక్షలు నిర్వహించే విషయములో యిప్పుడు అమలులో వున్న హైదరాబాదు రూల్స్ రెగ్యులేషన్లను యథాతథంగా వుంచవలసిందని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భములో 1961 ఏప్రిల్ నుంచి, ఆంధ్ర ప్రాంతములో పర్తింపజేస్తున్న సాంకేతిక పరీక్షల నియమ నిబంధనలు యిక్కడ కూడ అమలు చేయబడతాయని ప్రకటించబడిందని హైదరాబాదుకు చెందిన నియమ నిబంధనలలో యీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల కనీస వయస్సు, విద్యార్హతలకు ప్రాముఖ్యముండేది కాదని కొత్తగా అమలులోకి తెచ్చే నియమాల వల్ల ఆ అవకాశము పోతున్నదని విజ్ఞప్తిలో పేర్కొనబడినది.

ఇన్‌స్టిట్యూట్స్ అసోసియేషన్, ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్యకు యీ సమస్యను గురించి విన్నవిస్తూ అందచేసిన మెమోరాండములో ప్రవేశపరీక్షలో వుత్తీర్ణులు కానివారికి పాత నియమ నిబంధనల ప్రకారము యీ తరగతికి చెందిన పరీక్షలకు హాజరుకావడానికి వీలుండేదని యీ కొత్త యేర్పాటు వల్ల ఆ అవకాశము లేకుండా పోతున్నదన్న అభిప్రాయము వ్యక్తం చేయబడినది.

రాష్ట్రప్రభుత్వం, యీ అంశాన్ని పరిశీలించి యిప్పుడు తెలంగాణాలో అమలులో వున్న సాంకేతిక (పైప్ రైటింగ్, షార్టుహాండ్) పట్టాపరీక్షల విధానమును మార్చకుండా యథాతథంగా దానిని వుంచాలని అసోసియేషన్ కోరింది. ——

ఆసియా ఉత్పాదక సంస్థ

వ్యవస్థాపక సభ్యుడుగా జేరభారత ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, మే 17

ఆసియా ఉత్పాదక సంస్థ వ్యవస్థాపక సభ్యుడుగా చేరుటకు భారత దేశము నిశ్చయించింది. ఈ సంస్థ 9 ఆసియా రాజ్యాలు ఒక ఒడంబడికపై సంతకం చేసి ప్రారంభించాయి. సంస్థ ప్రథమ సమావేశం మే 22 నుండి 27 వరకు టోకియోలో జరుగుతుంది. సమావేశములో పాల్గొనునిమిత్తమై భారత ప్రభుత్వము ముగ్గురితో కూడిన ప్రతినిధివర్గాన్ని పంపుచున్నది. ఈ ప్రతినిధి వర్గానికి జాతీయ ఉత్పాదకసంస్థ అధ్యక్షులు డా॥ పి. ఎస్. లోకనాథన్ నాయకత్వం వహిస్తారు.

తారాపూర్ అణు విద్యుచ్ఛక్తి కేంద్రం

లండన్, మే 17

భారత దేశంలోని తారాపూర్ అణువిద్యుచ్ఛక్తి కేంద్రం నిర్మాణానికి బ్రిటన్‌లోని మూడు అణువిద్యుచ్ఛక్తి కేంద్రాల నిర్మాణ సంస్థలలోని ఒక సంస్థ టెండరు పెట్టనున్నది. ఈ మూడు సంస్థలూ కలిసి ఆటమిక్ పవర్ గ్రూప్ అనే పేరున వ్యవహరించుచున్నవి. బొగ్గు తదితర ఇంధనములు బాగా దొరకని తారాపూర్ వంటచోట్ల అణుశక్తి కేంద్రం ప్రయోజనములు చాలా ఉంటవని ఆటమిక్ పవర్ గ్రూప్ జనరల్ మేనేజరు శ్రీ ఇ ఎమ్. డైర్స్ చెప్పారు. మామూలు విద్యుచ్ఛక్తి కేంద్రాన్ని తారాపూర్‌లో నిర్మించవలెనంటే-అది పని చేయడానికి చాలాదూరం నుంచి రోజూ బొగ్గు సరఫరా చేయవలసివస్తుంది. అణువిద్యుచ్ఛక్తి కేంద్రం అయితే విమానములో వారానికి ఒక్కరోజు ఒకటిన్నర టన్నుల బొగ్గు రవాణా చేస్తే సరిపోతుందని కూడా చెప్పారు. ——

గుమాస్తా సంఘం

నూతన కార్యవర్గం ఎన్నికలు

సదాశివపేట, మే 17

శ్రీ శిద్దరామ్‌శెట్టి గుండప్ప అధ్యక్షతలో సదాశివపేట గుమాస్తా సంఘం సర్వసభ్య సమావేశం జరిగి కార్యదర్శి 1960-61 వ సంవత్సరపు నివేదిక ఆమోదించిన అనంతరము 1961-62 వ సంవత్సరానికై నూతన కార్యవర్గాన్ని ఈక్రిందివారితో ఎన్నుకోవడం జరిగింది:

అధ్యక్షుడు : శిద్దరామ్‌శెట్టి గుండప్ప. ఉపాధ్యక్షుడు: కవులెరాచప్ప, కార్యదర్శి: బిక్కనూరు చెన్నబసప్ప, సహాయకార్యదర్శి: కాసాలసాయన్న, కోశాధికారి: మహేంద్రకర్ వీరోజి. సభ్యులు: శ్రీ నిలి అడవయ్య, ఎమ్. శ్రీనివాస్, బి. రాములు, సరావు రాజలింగయ్య.

జాతీయ ప్రాజెక్టుల నిర్మాణ సంస్థ

రూ. 2 కోట్ల విలువచేసే పనుల పరిసమాప్తి

న్యూఢిల్లీ, మే 17

కేంద్ర రాష్ట్రప్రభుత్వాలు కలిసి ఏర్పాటుచేసిన జాతీయ ప్రాజెక్టుల నిర్మాణసంస్థకు1959-60సంవత్సరంలో రూ. 4.08 లక్షలు లాభం వచ్చినట్లు సంస్థవార్షికనివేదికలవల్ల తెలుస్తున్నది.

ఈసంస్థలో ప్రస్తుతం మధ్యప్రదేశ్, బీహారు, రాజస్థాన్, కేరళ, జమ్మూ-కాశ్మీర్ పంజాబు, అస్సాము రాష్ట్ర ప్రభుత్వాలు పాల్గొంటున్నాయి.

ఈసంస్థకు 1958-59లో రూ.8.74 లక్షలు, 1957-58లో రూ.8 29లక్షలు లాభం వచ్చింది.

1959-60లో వర్క్సు నిర్మాణంలో ఈసంస్థ ఎదుర్కొనవలసివచ్చిన కొన్ని కష్టాలనుగురించి కూడా వార్షిక నివేదికలో ప్రస్తావించడం జరిగింది. దుర్గమ ప్రాంతాలలో తోసి ప్రాజెక్టు కొరకు, రెంబల్ లోయ అభివృద్ధి పథకం కొరకు పనులుఎలానిర్వహించవలసి వచ్చింది అనివేదికలో ఉదాహరించారు.

1960 మార్చి మాసాంతానికి ఈ సంస్థ రూ. 218 లక్షలకు పైగా విలువ చేసే పనులు పూర్తిచేసింది. ఢిల్లీలో యమునా నదిపై వజీరాబాద్ బ్యారేజి నిర్మాణపుపనిఈసంస్థ బహు శీఘ్రంగా సుమారు ఏడునెలలలో పూర్తిచేసింది.

ఇప్పుడీసంస్థ, సూరత్‌గఢ్ బ్యారేజి, తావా ప్రాజెక్టుపై వంతెన, రాణా ప్రతాప్‌సాగర్ డాము, బారువా ప్రాజెక్టులకు సంబంధించిన పనులు కూడా నిర్వహిస్తున్నది.

నూటికి 3 న్నర వడ్డీగల జాతీయ ప్రణాళికా బాండ్లు

తిరిగి చెల్లింపునకు ఏర్పాట్లు

న్యూఢిల్లీ, మే 17

నూటికి 3 న్నర వంతుల వడ్డీగల జాతీయ ప్రణాళికా బాండ్లు తొలిసారిగా జారీచేసిన 1961వరకూ గడువుతో జారీ చేయబడినట్టి వాని శాలూకు మిగిలిన మొత్తం 1961 జూన్ 1 టవ తేదీన చెల్లించబడుతుందని తర్వాత వాటిమీద వడ్డీఏమీ రాదనీ కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ శాలూకు ఆర్థిక వ్యవహారాలశాఖ నిన్నపార్లమెంటులో తెలియచేసింది. ఆప్రకటనలో యింకా ఇలా వుంది. "లోగడ ప్రకటించినట్లు యీ పత్రాలు గలవారు 1967 వరకూ గడువుగలిగి నూటికి 3 న్నర వంతులు వడ్డీగల జాతీయ ప్రణాళికా బాండ్లు మూడవసారి జారీచేసినవానిలోకి మార్చుకోడానికిఆపత్రాలను దాఖలుచేయవచ్చును. ఇందునిమిత్తమై దరఖాస్తులు 1961 మే 29 నుంచి 1961 జూన్ 3 వరకూ స్వీకరించబడతాయి. ఇతర నిబంధనలు, షరతులు కూడా ప్రకటించ బడ్డాయి.

ఆవిధంగా మార్చుకోడానికి ఇష్టపడనివారు తిరిగి చెల్లింపునకు ఆపత్రాలను దాఖలు చేయవచ్చును. గడువు తేదీన రావలసినసొమ్ము యిచ్చివేయడానికి వీలుగా, ఆపత్రాలను పబ్లిక్ డెట్ కార్యాలయం, రెజిస్ట్రీ లేక స్టేటు బ్యాంకు ఆఫ్ ఇండియా, స్టేటు బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు, స్టేటు బ్యాంకు ఆఫ్ మైసూరు బ్రాంచీలలో 1961 మే 25 న గాని అతర్వాతగాని దాఖలుచేయవచ్చును. పూర్తి వివరాలకు పైనపేర్కొన్న ఏకార్యాలయం నుంచైనా పొందవచ్చును."

సంగీత నాటకాలలో శిక్షణ శిబిరం

హైద్రాబాద్, మే 17

ఉదయపూర్ (రాజస్థాన్)లోని భారతీయ లోక కళా మండలివారు మండలి ఆవరణలో జూన్ 1వతేదీ లగాయతు 30వ తేదీవరకు జానపద నృత్యాలు, సంగీతం, నాటకాది కళలలో వేనవి శిక్షణ శిబిరం నిర్వహించతలపెట్టారు. సాయంత్రం 5-30గంటల నుంచి రాత్రి 7-30 గంటలవరకు శిక్షణ జరుగుతుంది. ఈరంగాలలో కొంత ప్రవేశం వుండి, వయస్సు 25 సంవత్సరాలకు మించివున్న స్త్రీపురుషులను శిక్షణకు చేర్చుకుంటాయి. జానపద సంగీతం, భజనలు, జానపద నృత్యాలు, నాటకాలలోనూ, వాద్య సంగీతంలోనూ, మేకప్‌లోను, బొమ్మలాటలోనువిద్యార్థులకుప్రత్యేకశిక్షణ ఇవ్వబడుతుంది.

పూర్తిసమయం శిక్షణ పొందగోరే విద్యార్థులకు వసతిసౌకర్యం ఉచితంగా లభింపజేయబడుతుంది. భోజన వసతి మాత్రం వారే యేర్పాటు చేసుకోవాలి. వీరికి ప్రతిరోజూ ఉదయం 8 గంటలనుంచి 11 గంటలవరకూ తిరిగి సాయంత్రం 3గంటలనుంచి రాత్రి 7గంటలవరకు శిక్షణ ఇస్తారు.

వైస్ ప్రెసిడెంటు జాన్సన్ ఢిల్లీయాత్ర

ముఖ్యంగా ఆర్థిక విషయాలకు సంబంధించి ఉంటుందని గాల్‌బ్రేత్ వివరణ

న్యూఢిల్లీ, మే 17

అమెరికా వైస్‌ప్రెసిడెంట్ లిండన్ జాన్సన్ ఈనెల 18న ఢిల్లీవచ్చి ఉండే రెండు రోజులలో ఆర్థిక విషయాలకే ఎక్కువ ప్రాధాన్యము ఇవ్వబడుతుందని రాయబారి జాన్ కెనెత్ గాల్‌బ్రేత్ చెప్పారు.

రాయబారి గాల్‌బ్రేత్ పత్రికా విలేఖర్లతో మాట్లాడుతూ "వైస్‌ప్రెసిడెంట్ లిండన్ జాన్సన్ ముఖ్యముగా ఇండియా అభివృద్ధి కృషిని చూడటానికి దానిని గురించి ఇంకా ఎక్కువగా తెలుసుకోటానికీ, మూడవపంచవర్ష ప్రణాళికకు సహాయం గురించి, ఈ సహాయాన్ని మరింత ఉపయోగకరంగా, సమర్థవంతంగా వినియోగించే పద్ధతులను గురించి మాట్లాడటానికి వస్తున్నారు" అని నొక్కి చెప్పారు.

వైస్ ప్రెసిడెంట్ జాన్సన్ మే18వ తేదీని మధ్యాహ్నం 12-30 గంటలకి న్యూఢిల్లీ చేరుతారు. ఈ ప్రయాణములో వైస్ ప్రెసిడెంటుతోపాటు అమెరికన్ అభివృద్ధి పరపతి ఋణనిధికి చెందిన శ్రీ స్టీఫెన్ కూడా వస్తుండటాన్నిబట్టి ఆర్థిక విషయాలకే ప్రాధాన్యము ఉంటుందని స్పష్టమవుతున్నదని గాల్‌బ్రేత్ అన్నారు.

శ్రీ జాన్సన్ ఢిల్లీలో ఉండగా ప్రధాని నెహ్రూతో, రాష్ట్రపతి రాజేంద్ర ప్రసాద్‌తో విస్తృత సమాలోచనలు జరుపుతారు. ఆయన ఉపరాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, ఆర్థికమంత్రి మురార్జీ దేశాయ్‌లతో కూడా సమావేశాలు జరుపుతారు. ప్లానింగ్ కమిషన్ సభ్యులను కూడా ఆయన కలుసుకొంటారు.

మే 19వ తేదీని వైస్ ప్రెసిడెంటు జాన్సన్ అమెరికా సహాయముతో జరుగుతున్న కొన్ని ముఖ్య భారత అభివృద్ధి కార్యక్రమాలను తిలకిస్తారు. ఉత్తరప్రదేశ్‌లో అమెరికా ప్రభుత్వ సహాయంతో స్థాపింపబడినవ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని ఆయన సందర్శిస్తారు. ఆయన తాజ్‌మహల్ ఇంకా ఆగ్రా సమీపాన కొన్ని గ్రామాలు కూడా సందర్శిస్తారు,

ఇప్పుడు వైస్ ప్రెసిడెంట్ చేస్తున్న ఈపర్యటనను బట్టి అమెరికా విదేశాంగ విధానంలో మార్పు వచ్చినట్లు అంటారా అని అడగ్గా శ్రీగాల్‌బ్రేత్ ఇప్పుడు అమెరికా కాంగ్రెసుముందు ఉన్న సహాయ కార్యక్రమాల బిల్లును బట్టి ప్రభుత్వం సైనికసహాయం కంటే ఆర్థిక సహాయానికి యెక్కువ ప్రాముఖ్యం ఇస్తున్నట్లు వ్యక్తమవుతుందన్నారు. "తటస్థరాజ్యాలు, లేక ఎటూ మొగ్గని రాజ్యాలంటే అమెరికా అపనమ్మకదృష్టితో చూడటంలేదు" అని ఆయన స్పష్టంచేశారు.

మాజీ వైమానికులకు సహాయం

హైద్రాబాద్, మే 17

పౌరజీవితములో పునరావాసము యేర్పరిచే నిమిత్తం ఉద్యోగావకాశాలను మాజీ వైమానికులకు వారి కుటుంబీకులకు కల్పించడంలో వీలయినంత సహాయము చేయబడుతుందని, హైద్రాబాదు జిల్లాలోను, జంటనగరాలలోనూ నివాసముంటున్న మాజీ సైనికులు హైదరాబాదులోని సైఫాబాదులోవున్న జిల్లా సైనిక, వైమానిక, నావికుల బోర్డు కార్యదర్శిని సంప్రదించవలసిందిగా తెలియజేస్తున్నారు. ——

కల్వకుర్తి తాలూకా ద్వితీయ యువజనోత్సవాలు

కల్వకుర్తి, మే 17

కల్వకుర్తి తాలూకా ద్వితీయ యువజనోత్సవాలు మే 18, 19, 20 తేదీలలో కల్వకుర్తిలో జరుగగలవు. ఉత్సవాల సందర్భంగా తాలూకాకు చెందిన వివిధ యువకుల మధ్య క్రీడారంగ, సాహిత్య, సాంస్కృతిక, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహింపబడును.

ఉత్సవాలను 18వ తేదీ సాయంత్రము మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ ప్రారంభిస్తారు. శ్రీ వి. బి. రాజు (పి. సి. సి. కార్యదర్శి) అధ్యక్షత వహిస్తారు. డా॥ బి. రామరాజు జానపద సాహిత్యాన్నిగూర్చి వుపన్యసిస్తారు. అమరాంధ్ర వీరుడు, అల్లూరి సీతారామరాజు నాటిక యింకా యితర నాటికలు ప్రదర్శింపబడును. రెండవ నాటి కార్యక్రమానికి శ్రీ ఎం. చెన్నారెడ్డి అధ్యక్షత వహిస్తారు. డా॥ దివాకర్ల వెంకటావధాని ఉపన్యసిస్తారు. మూడవనాడు విజేతలకుబహుమతులు పంచబడుతాయి.

కాశ్మీర్‌లో జరి బుటేదారీపనులు చూపుతూ వస్త్రాలు తయారు చేస్తున్న సహకార సంఘ సభ్యులు.

గుజరాత్ రాష్ట్రంలోని ఖైరా జిల్లాలో కొందరు రైతులు సహకార వ్యవసాయ సంఘంలో చేరి సేద్యం చేసుకుంటున్నారు.

లేఖావళి

వరకట్ననిషేధము

ఆర్యా!

మే 6వతేదీన పార్లమెంట్ ఉభయ సభలుసంయుక్తముగాసమావేశమయి సమగ్రంగా చర్చలుజరిపి దేశంలోని ఒక పాత మలిన ఆచారాన్ని రూపుమాపాయి. ఆఆచారమే "వరకట్నం" దానిపై పార్లమెంట్ సభ్యులు ఎంతో శ్రద్ధగా విచారించి శాసనముచేశారు మే 9వతేదీన ఎందరో యువతులు వరకట్నమిచ్చుకోజాలక నూయ్యియో, గొయ్యియో చూచుకొనవలసి వచ్చెడిది. అభాగ్యులైన మహిళల ప్రాణరక్షణ గావించుటకై ఈశాసనమును "ప్యాసు" చేసిన పార్లమెంటు సభ్యులను అభినందించక తప్పదు.

ఆచార్యకృపలాని బిల్లును ఆమోదించిన, ఆదిశాసనరూపములోవిజయవంత మవుతుందని తాను ఆశించజాలనని అన్నారు. కాని దేశములోని ప్రతిపౌరుడు సహకరించిన తర్వాత కాని దేముంది? ప్రతి స్త్రీ, పురుషుడు అందరు ఒక్కటైతై ఎదుర్కొంటే ఫలముకాని దేచట్టము?

ఈ శాసనమును వ్యతిరేకించిన కొందరు సభ్యులు దేశములోని కుళ్ళును మాపడానికి కంకణము కట్టుకొన్నట్టు లేరు కొందరు బిల్లును ఆమోదించినప్పటికీ, కట్నాలు కోరే వారిని శిక్షించడం తగదని అన్నారు. కాని శిక్షలేని చట్టము బూడిదలో పోసిన పన్నీరే?

ఏది ఏలాగయినా శాసనం ఆమోదించబడ్డది. అది గొప్ప సంతోషకరమైన విషయము దీని అమలుకు ప్రతి పౌరుడు సహకరించి విజయవంతం చేయవలెను.

ఇట్లు

హోసాకోట్టూర్ 17-5-61 | కె. అంబరీషు, ఎం. పద్మనాభరెడ్డి

రామన్నపేటతాలూకాప్రముఖ కమ్యూనిస్టు రాజీనామా

రామన్నపేట, మే 17

నల్లగొండ జిల్లా రామన్నపేట తాలూకా పులిగిల్ల గ్రామములో నైజాం ప్రభుత్వ కాలము నుండి కమ్యూనిస్టుపార్టీకి పెద్ద అడగావుండి పార్టీ పెల్లులను పోషించి, పెద్దచేసి ఒక పెద్ద పరగణాకు నాయకత్వం వహించిన శ్రీ కొమ్మిడి సత్తిరెడ్డి కమ్యూనిస్టుపార్టీకి రాజీనామా ఇచ్చారు. అంతర్జాతీయంగా, జాతీయంగా, భారత కమ్యూనిస్టుపార్టీ అవలంబించే తప్పుడు విధానాలవలన చాలకాలము భారత దేశములో కమ్యూనిస్టుపార్టీ మనలేదని తెల్పుతూ ఆయన ప్రత్యేకంగా రామన్నపేట జిల్లాకు సమితి ఎన్నికలలో కమ్యూనిస్టుపార్టీ అవలంబించే బూర్జువాతత్వాన్ని అవకాశవాద ధోరణిని నిరసించారు. పవిత్ర భారతజాతి శ్రేయస్సుదృష్ట్యా ఆయన కాంగ్రెస్ సంస్థలోచేరి సేవచేయడానికి నిర్ణయించుకున్నారు.

ఆకాశవాణి గ్రామస్థుల కార్యక్రమ సలహా సంఘ సమావేశం

హైదరాబాదు, మే 17

ఆకాశవాణి హైదరాబాదు విజయవాడ కేంద్రాల తాలూకు గ్రామస్థుల కార్యక్రమం సమిష్టిసలహా సంఘం ఆకాశవాణి హైదరాబాదు కేంద్రంలో 1961 మే20తేదీ సాయంత్రం 3-30 గంటలకు సమావేశమై అంతమైన మూడు నెలలలోని కార్యక్రమాలను సమీక్షించి, వచ్చే మూడు నెలల కార్యక్రమాలను పరిశీలిస్తారు.

ది నిజాం సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్., పోస్టు బాక్స్ నెం. 117, ఫతేమైదాన్‌రోడ్, హైద్రాబాద్.

టెండరు నోటీసు

ఒకే మొత్తములో వివిధ సైజులలోనున్న పాత గోనె సంచులను కొనుటకుగాను 1961 సం॥ మే 30 వ తేది సా॥ 3-00 గం॥ వరకు సీల్డు టెండర్లు యీ క్రింద సంతకముచేసిన వారి చే అంగీకరింపబడును. వీటిని షక్కర్‌నగర్ యందు గల మా ఫ్యాక్టరీవద్ద "ఉన్నది ఉన్నట్లు" పద్ధతిన తనిఖీ చేయవచ్చును. టెండరుదార్లు తరగతులుగా యేర్పరిచే అధికారము తీసుకొనకుండా టెండర్లను మొత్తము భాగమునకు పంపవలెను.

టెండర్లతో ఎర్నెస్టు పైకముక్రింద రు. 50/- నగదు జమకట్టిన రసీదుగాని లేక ఏ షెడ్యూల్డుబ్యాంకుచే "చెల్లించుటకు యోగ్యమైనదని" సర్టిఫైచేయబడిన చెక్కునుగాని పంపవలెను. ఈ క్రింద సంతకము చేసిన వారికి ఏ టెండరునుగాని కారణములు చెప్పకుండా అంగీకరించుట లేక నిరాకరించే అధికారము ఉన్నది.

సం॥

సేల్స్ అండ్ పర్చేజ్ ఆఫీసర్.